Published from Kadapa RNI.NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com



లోపలి పేజీలో తిరుమల నగర్ లో అంగరంగ వైభవంగాగంగమ్మజాతర!

కడప KADAPA

సంపుటి:01 | సంచిక:203 | గురువారం | జూన్ 26, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/-

Vol.No.01 | Issue No.203 | Thursday | 26 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana



ఖాకీల కలహాలు బైట పెట్టేదే కలం
అలాంటి కలం నేడు కలంకితం అయ్యిందా ..అయ్యేలా చేస్తున్నారా.. చేసారా..
కత్తి కన్నా కలం గొప్పదన్నారు..
అలాంటి కలానికే కలుషితం చేసేదెవరు...చేస్తున్నదెవరు..
న్యాయమా అన్యాయమా అన్నది నలుగురికీ తెలియజెప్పక...
నలుగురి నోళ్ళలో ఏమిటీ అన్యాయం అనిపించు కుంటుంటే...
మన సమస్యలే బోలెడుంటే ..ప్రజా సమస్యలను పైకి చూపించే దెన్నడు...
మనలోనే ఇన్ని లోపాలుంటే ఇతరుల లోపాలను ఏలెత్తి చూపగలరా..
అసలు నాయకత్వ మంటే ఏమిటీ...
నలుగురికి మేలు చేయలేని నాయకత్వంతో ఉపయోగ మేమిటీ..
దేనికోసం అందరికి కాదు కొందరికే అన్న వాదం...
ఎవడి సొమ్ముకు ఎవడు బాధ్యుడు...
ఓ కళహ ప్రియులారా కలానికెందుకు ఇంత కళంకితం తెస్తారు...
ఓ కాలమా కలానికెంత కానీ తెచ్చి పెట్టేరే...
ఈ కాలం కలానికి తప్పదు కష్ట కాలం...
ఏమిటా కస్టం... ఎందుకంత కష్టం...ఎందుకు ఎవరిష్టం.. వారిష్టం..

(రామమోహన్ రెడ్డి)

"The pen is mightier than the sword"అవును, "కలం కత్తి కంటే శక్తివంత మైనది" అనేది ఒక ప్రసిద్ధ సామెత. దీని అర్థం, మాటలు, రాతలు, ఆలోచనలు భౌతిక బలం (కత్తి) కంటే ఎక్కువ శక్తివంతమైనవి. ఆలోచనలు, జ్ఞానం, భావోద్వేగాలు, మరియు సమాచార మార్పిడి ద్వారా ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యం కలం కలిగి ఉంటుంది. ఈ సామెతలో, కలం అంటే రాత మరియు కమ్యూనికేషన్ అని అర్థం, కత్తి అంటే హింస లేదా భౌతిక బలం. కలం ద్వారా వ్యక్తీకరించే ఆలోచనలు, మాటలు, సమాజంలో మార్పులు తీసుకురాగలవు మరియు ప్రజల ఆలోచనా విధానాన్ని ప్రభావితం చేయగలవు. కత్తి కేవలం ఒక వ్యక్తి లేదా సమూహాన్ని శారీరకంగా నియంత్రించగలదు, కానీ కలం ద్వారా వచ్చే ఆలోచనలు మరియు మాటలు ప్రపంచాన్ని మార్చగలవు. కత్తి కంటే కలం శక్తివంతమైనది " అనేది సామాజిక లేదా రాజకీయ మార్పుకు సాధనంగా హింస కంటే వ్రాసిన పదం మరింత ప్రభావవంతంగా ఉంటుందని సూచించే వ్యక్తీకరణ. ఈ భావన వేల సంవత్సరాలుగా వ్రాత సాధనాలు మరియు ఆయుధాల రూపక వైరుధ్యాలతో వ్యక్తీకరించబడింది.కలం కత్తి కంటే శక్తివంతమైనది" అనే నిర్దిష్ట పదజాలాన్ని మొదట 1839లో ఆంగ్ల రచయిత ఎడ్వర్డ్ బుల్వర్-లైటన్ ఉపయోగించారు.అంటే 18 శతాబ్దంలో నే కలం యొక్క గొప్పదనాన్ని వివరించడం జరిగింది. అయితే ఇక్కడ ఇప్పుడు కలం కంటే కత్తి దే గొప్పది అన్నట్లుగా పరిస్థితి దాపురించింది. కారణం కలానికి కూడా కులం, మతం,జాతీ వర్ణం అన్నిటిని ఆంటగట్టి తమ స్వార్థ పూరిత ప్రయోజనాల కోసం బహుళ ప్రయోజనాలను బలిచేస్తున్న బలమైన శక్తులు పనిచేస్తున్నాయి.ఇదంతా కొంత కాలమే అన్నది జగమెరిగిన సత్యమైన కేవలం అహంకారపు ధోరణి ఆలోచన లేని విధానాలు అందరి వారిగా కాకుండా కొందరి వారిలాగే మిగిలి పోతామన్న ఇంగిత జ్ఞానం లేకపోవడం కూడా ఒక కారణం అవ్వచ్చు. ఇక అందరూ నాయకులే.నాయకుడు అంటే అర్థం కూడా సరిగా తెలియని,తెలుసుకోలేని, తెలుసుకోవాలన్న జిజ్ఞాస లేని వారున్న పరిస్థితుల్లొ కలం కొట్టు మిట్టాడుతూ ఉంది.

మిగతా 2లో

# ఖాకీల చేతిలోకి కలం

## హైదరాబాద్ మాదిరిగానే అమరావతి అభివృద్ధి

**విజయవాడలో ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశం**
**ముఖ్య అతిథిగా హాజరైన సీఎం చంద్రబాబు**
**గతంలో పారిశ్రామికవేత్తలతో మాట్లాడటానికి నేతలు వెనుకాడేవారన్న సీఎం**
**పీవీ నరసింహారావు ప్రపంచీకరణ నిర్ణయంతో దేశ ఆర్థిక వ్యవస్థ మెరుగుపడిందని వ్యాఖ్య**
**ప్రభుత్వ విధానాలు పరిశ్రమలకు అనుకూలంగా ఉన్నాయని**

**ఫిక్కీ కితాబు**

దేశ పురోగతిలో ఐటీ కీలక పాత్ర పోషిస్తోందని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. టెక్నాలజీని ముందుకు తీసుకెళ్లడంలో ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో సాంకేతిక పరిజ్ఞానంతో వివిధ రకాల డ్రోన్స్ అభివృద్ధితో మానవాళికి అనేక రకాలైన సేవలు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. సాంకేతకత జీవితంలో ఒక భాగంగా మారుతుందని వ్యాఖ్యానించారు.

విజయవాడలో నిర్వహించిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో సీఎం పాల్గొని మాట్లాడారు.స్వర్ణాంధ్ర విజన్ 2047ను సాకారం చేసేందుకు తమ వైపు నుంచి పూర్తి మద్దతు ఉంటందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం వెల్లడించింది. సమావేశానికి హాజరైన సీఎం చంద్రబాబుకు ఆ సంస్థ ప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ముఖ్యమంత్రి సమావేశాన్ని ప్రారంభించారు. ఇందులో వివిధ కంపెనీల యాజమాన్యాలు, ప్రతినిధులు పాల్గొన్నారు. ఏపీ సర్కార్ చేపడుతున్న చర్యలు చేస్తున్న పాలసీలు ఇండస్ట్రీ ఫ్రెండ్లీగా ఉంటున్నాయని ఫిక్కీ ప్రతినిధులు తెలిపారు. ఎంఎస్ఎంఈల విషయంలో చంద్రబాబు నేతృత్వంలో ప్రభుత్వం తీసుకుంటున్న చొరవకు ఫిక్కీ అభినందనలు తెలిపింది. టెక్నాలజీతో మనం డ్రైవింగ్ చేసే విధానాన్ని సైతం కనిపెట్టగలమని చంద్రబాబు పేర్కొన్నారు. డ్రోన్స్ తో రాత్రి సమయంలో పోలీసులు పెట్రోలింగ్ చేస్తున్నట్లు తెలిపారు.

2

ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, నాలెడ్జితో ఎన్నో అద్భుతాలు సృష్టిస్తున్నామని వెల్లడించారు. మోదీ వికసిత్ భారత్ లక్ష్యానికి అనుగుణంగా స్వర్ణాంధ్రప్రదేశ్ విజన్ లక్ష్యం నిర్దేశించుకున్నట్లు చెప్పారు. ఆధునిక సాంకేతికతకు చిరునామాగా రాజధాని అమరావతిని నిర్మిస్తున్నామని చంద్రబాబు పేర్కొన్నారు.





**వైయస్ జగన్**

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:- రాష్ట్రంలో ప్రభుత్వం మారి సంవత్సం అవుతోందని ఇంత తక్కువ వ్యవధిలో ఒక ప్రభుత్వంపై వ్యతిరేకత ఈ

## 'బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ'

**-ఎన్నికల ముందు చంద్రబాబు ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడాన్ని ప్రజల్లో ఎండగట్టాలి**
**-రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో'.. 'చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..' పేరుతో వైయస్సార్‌సీపీ 5 వారాల బృహత్తర కార్యక్రమం**
**-దీనికి సంబంధించి క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ**
**-ఇంటింటికీ దాన్ని చేర్చేలా కార్యక్రమం ప్రారంభం**
**-వైసీపీ అధ్యక్షుడు, మాజీముఖ్యమంత్రి**

స్థాయిలో గతంలో ఏనాడూ లేదని వైసీపీ అధినేత, మాజీముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు.బుధవారం తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలతో రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ "అంత తక్కువ కాలంలోనే ఇంత దారుణమైన ప్రజా వ్యతిరేకత కనిపిస్తోంది.

మిగతా 2లో



## ఇకపై ప్రతిరోజూ ప్రజలు కార్యకర్తలతో వారిచ్చే ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం!

**కూటమి ప్రభుత్వ విజయాలను జులై 2నుంచి ఇంటింటికీ తీసుకెళ్లండి**
**కూటమిలో మనది పెద్దన్న పాత్ర... సమన్వయంతో ముందుకు సాగాలి**
**ఓర్పు, సహనంతో ప్రజల్లోకి వెళ్లి సమస్యల పరిష్కారానికి కృషిచేయండి**
**మచిలీపట్నం ఉత్తమ కార్యకర్తల సమావేశంలో యువనేత నారా లోకేష్**

ప్రజాభూమి ప్రతినిధి, మచిలీపట్నం:

ఇకపై పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, నేను ప్రతిరోజు 5గురు ప్రజలు, 5గురు కార్యకర్తలతో మాట్లాడి ప్రభుత్వ కార్యక్రమాల అమలుతీరు, పార్టీ అంతర్గత సమస్యలపై ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం, కమ్యూనికేషన్ గ్యాప్ వల్ల కొన్ని సమస్యలు తలెత్తుతున్నాయి, పార్టీ కోసం కష్టపడిన ఏ ఒక్క కార్యకర్తను విస్మరించేది లేదు, తప్పనిసరి వారి సేవలను గుర్తిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. మచిలీపట్నంలో నిర్వహించిన ఉత్తమ కార్యకర్తల సమావేశంలో లోకేష్ మాట్లాడుతూ... గత ఎన్నికలకు ముందు బాబు సూపర్ – 6, బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారంటీ, ఎన్నికల తర్వాత మన టిడిపి, సభ్యత్వం కార్యక్రమాల్లో కార్యకర్తలంతా చురుగ్గా పాల్గొన్నారు. పార్టీ కార్యకలాపాలను డిజిటల్ విధానంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో అనుసంధానించి పనిచేసిన వారిని గుర్తించాలన్నదే మన పార్టీ విధానం. అధికారంలోకి వచ్చాక కేడర్ ను మరువకుండా చంద్రబాబు గారు, నేను ప్రతిజిల్లాకు వెళ్లినపుడల్లా కార్యకర్తలను కలుస్తున్నాం. పార్టీ అధినేత నుంచి కార్యకర్త వరకు పార్టీ ఆదేశాలను అమలు చేస్తాం. తెలుగుదేశం పార్టీ ఒక కుటుంబం. పార్టీ సంస్థాగత విషయాలు, సమస్యలపై చంద్రబాబు గారితో ఎప్పటికప్పుడు చర్చిస్తున్నా. 10 నిర్ణయాల్లో ఒక తప్పు జరగొచ్చు,తప్పులున్నపుడు వివిధ స్థాయిల్లో నాయకుల ద్వారా తమ దృష్టికి తెస్తే సరిదిద్దుకుంటాం అని లోకేష్ అన్నారు.జులై 2నుంచి గడపగడపకు వెళ్లండిజులై 2వతేదీ నుంచి ప్రతిఒక్కరూ గడపగడపకు వెళ్లి గత ఏడాది కాలంలో మనం సాధించిన విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. బాబు సూపర్ – 6 కార్యక్రమాలన్నింటినీ ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద ఒక్క జిఓ తో రూ.8,745 వేల కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమచేశాం. ఆర్థిక ఇబ్బందులున్నా నిర్ణీత సమయానికే తల్లికి వందనం పథకాన్ని విజయవంతంగా అమలుచేశాం. మెగా డిఎస్సీ ద్వారా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టాం.పెద్దఎత్తున పరిశ్రమలను రప్పించడం ద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పనకు శాయశక్తులా కృషిచేస్తున్నాం. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా వృద్ధులకు 4వేల పెన్షన్ అందజేస్తున్నాం. ఆగస్టు 15నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయబోతున్నాం.

మిగతా 2లో

ప్రజాభూమి

**ఇకపై ప్రతిరోజూ ప్రజలు కార్యకర్తలతో వారిచ్చే ఫీడ్ బ్యాక్ తీసుకుంటాం!**

మొదటిపేజీ తరువాయి

అహంకారం, ఇగోలను వీడండి!అహంకారం, ఇగోలను ప్రజలు హర్షించరు. గత పాలకులు అహం కారంతో వ్యవహరించడం వల్లే 151 కాస్త 11కి పడిపోయింది. ఎవరైనా నాయకులు తప్పుగా ప్రవర్తిస్తే ఆ ప్రభావం పార్టీపై పడుతుంది. ప్రజల్లోకి వెళ్లి ఓర్పు, సహనంతో వారు చెప్పే సమస్యలను వింటూ పరిష్కారానికి కృషిచేయండి. గత ప్రభుత్వం కక్షసాధింపుతో నిలిపివేసిన ఉపాధి హామీ, నీరు – చెట్టు బిల్లులను 90శాతం వరకు క్లియర్ చేశాం, మిగిలినవి కూడా జులైలోగా అందజేసే ఏర్పాటుచేస్తాం. కార్యకర్తలపై గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులు, పెండింగ్ బిల్లులు వంటి సమస్యలుంటే మంగళగిరి కేంద్ర కార్యాలయానికి వచ్చి పరిష్కరించుకోండి. యువగళం పాదయాత్ర, శంఖారావం కార్యక్రమంలో మీ ప్రాంతానికి రాలేకపోయాను, ఆ తర్వాత నా అవసరం లేకుండా మీరు భారీ మెజారిటీతో పార్టీని గెలిపించారు. పాదయాత్రలో తెలుగుదేశం పార్టీ బలం, బలహీనతలను నేను క్షేత్రస్థాయిలో తెలుసుకున్నా. చట్టపరిధిలో రెడ్ బుక్ తన పని తాను చేసుకుపోతుంది, ఈ విషయంలో ఎవరికీ ఎటువంటి అనుమానాలు అవసరం లేదు.రాష్ట్ర ప్రయోజనాల కోసమే కూటమిగత వైసిపి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల్లో ముంచి దివాలా తీయించింది. ప్రధాని మోడీజీ మనకు అన్నివిధాలా సహకరిస్తూ ఆక్సిజన్ అందిస్తున్నారు. అమరావతి, విశాఖ ఉక్కు, విశాఖ రైల్వే జోన్ వంటి అన్ని కోర్కెలను ప్రధాని తీరుస్తున్నారు. రాష్ట్ర ప్రయోజనాల కోసమే టిడిపి, జనసేన, బిజెపిల కూటమి ఏర్పాటైంది, కూటమిలో మనది పెద్దన్న పాత్ర, సమస్య లుంటే కూర్చుని మాట్లాడుకుని పరిష్కరించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలి.

# సంపాదకీయం

## కాల్షియం లోపం ఉన్నవారు కచ్చితంగా తీసుకోవాల్సిన ఫుడ్స్!



కాల్షియం లోపం వల్ల చాలా రకాల ఆరోగ్య సమస్యలు వస్తాయి. మరీ ముఖ్యంగా ఎముకలు బలహీనపడతాయి. దానివల్ల చిన్న దెబ్బలకే ఎముకలు విరగడం వంటి సమస్యలు ఎదురవుతాయి. కాబట్టి కాల్షియం లోపం ఉన్నవారు కొన్ని రకాల ఫుడ్స్ ని కచ్చితంగా తీసుకోవాలి. అవేంటో ఇక్కడ చూద్దాం. కాల్షియం లోపానికి ప్రధాన లక్షణం ఎముకల బలహీనత. ఎముకలు ఆస్టియోపోరోసిస్ అనే స్థితికి చేరుకుని.. చాలా బలహీనంగా మారి, చిన్న గాయానికే విరిగిపోయే అవకాశం ఉంది.కండరాల నొప్పి, బిగుసుకుపోవడం: కాళ్లు, చేతులు, వీపులో కండరాల నొప్పి లేదా బిగుసుకుపోవడం తరచుగా జరుగుతుంది.

పళ్ళు బలహీనపడటం: పళ్లు తేలికగా విరిగిపోవడం, క్షయం రావడం వంటి సమస్యలు రావచ్చు.అలసట: ఏ పనీ చేయలేనంత అలసటగా అనిపిస్తుంది.చర్మం, జుట్టు, గోళ్లలో మార్పులు: చర్మం పొడిబారడం, జుట్టు రాలడం, గోళ్లు విరిగిపోవడం వంటివి కూడా కాల్షియం లోపానికి సంకేతాలు కావచ్చు.మానసిక స్థితిలో మార్పులు: కొందరికి మానసిక ఆందోళన, చిరాకు వంటివి కూడా రావచ్చు.పిల్లలు: కాల్షియం లోపం ఉన్న పిల్లలకు పళ్లు ఆలస్యంగా వస్తాయి. ఎదుగుదల ఆగిపోవచ్చు.

పాలు, పాల ఉత్పత్తులు: ఇవి క్యాల్షియంకు మంచి వనరులు. రోజుకి ఒక గ్లాసు పాలు తాగడం లేదా యోగర్ట్, మజ్జిగ, పన్నీర్, చీజ్, నెయ్యి వంటి పాల ఉత్పత్తులు తినడం వల్ల శరీరానికి కావాల్సిన కాల్షియం లభిస్తుంది. పిల్లలకీ, పెద్దలకీ పాలు చాలా మంచిది. లాక్టోస్ అలెర్జీ ఉన్నవారు సోయా పాలు, బాదం పాలు వంటివి తీసుకోవచ్చు.

ఆకుకూరలు:ఆకుకూరలు కాల్షియంతో నిండి ఉంటాయి. మునగాకు, పాలకూర, తోటకూర, మెంతికూర, అగతికూర.. వంటి ఏ కూరనైనా వారానికి మూడు సార్లు తినండి. ఆకుకూరలను పప్పుతో.. కూరగా, లేదా సూప్‌లో కూడా వేసుకుని తినచ్చు. మీకు చేపలు ఇష్టమైతే.. సాల్మన్, సార్డినెస్, నెత్తిలి, కెండై వంటి చేపలు తినచ్చు. వీటిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. ఎముకలకు అవసరమైన విటమిన్ D కూడా ఉంటుంది. ముఖ్యంగా ఎముకలతో సహా తినే చిన్న చేపలు ఇంకా ఎక్కువ కాల్షియం ఇస్తాయి.

పప్పులు, ధాన్యాలు:పప్పు ధాన్యాలు, శనగలు, రాజ్మా, తోటకూర పప్పు, పెసరపప్పు వంటి వాటిలో కాల్షియం ఉంటుంది. ధాన్యాల్లో రాగులు కాల్షియంకు మంచి వనరు. రాగులతో ముద్ద, దోశ, జావ చేసుకోవచ్చు. పిల్లలకు రాగిజావ చాలా మంచిది. కొర్రలు, సామలు వంటి చిరుధాన్యాల్లో కూడా మంచి కాల్షియం ఉంటుంది.

బాదం, పిస్తా, వాల్‌నట్స్ వంటి నట్స్‌లో కాల్షియం ఉంటుంది. నువ్వులు, చియా విత్తనాలు, గుమ్మడి విత్తనాలు, పొద్దుతిరుగుడు విత్తనాల వంటి వాటిలో కాల్షియంతో పాటు శరీరానికి అవసరమైన మంచి కొవ్వులు కూడా ఉంటాయి. రోజూ ఒక గుప్పెడు నట్స్ తినడం, ఒక చెంచా నువ్వులు తినడం మంచిది.

పండ్లు: ఆరెంజ్, అంజీర్, బొప్పాయి వంటి కొన్ని పండ్లలో కాల్షియం ఉంటుంది. పండ్లు శరీరానికి పోషకాలను అందించడమే కాకుండా అనేక వ్యాధుల నుంచి రక్షిస్తాయి. ఎండు అంజీర్ కాల్షియంకు మంచి వనరు.కాల్షియంను శరీరం బాగా గ్రహించుకోవడానికి విటమిన్ D చాలా అవసరం. విటమిన్ D కి సూర్యకాంతి ఉత్తమ వనరు. రోజూ ఉదయం 7 నుంచి 10 గంటల వరకు లేదా సాయంత్రం 4 నుంచి 6 గంటల వరకు 15-20 నిమిషాలు ఎండలో ఉండండి. లేదా గుడ్లు, పుట్టగొడుగులు (సూర్యకాంతిలో పెరిగినవి), కొవ్వు చేపలు వంటివి తినవచ్చు. విటమిన్ D లోపం ఉంటే.. ఎంత కాల్షియం తీసుకున్నా శరీరం దాన్ని గ్రహించదు.ఆహారంలో ఎక్కువ ఉప్పు వేసుకుంటే అది కాల్షియంను మూత్రంలో బయటకు పంపిస్తుంది. కాఫీ, టీ వంటి పానీయాలు ఎక్కువగా తాగడం వల్ల కాల్షియం శోషణ తగ్గుతుంది.ధూమపానం, మద్యపానం ఎముకల ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తుంది.కొన్ని మందులు కాల్షియం శోషణను ప్రభావితం చేస్తాయి. దీని గురించి మీ వైద్యుడితో మాట్లాడటం మంచిది.

# ఖాకీల చేతిలోకి కలం

మొదటిపేజీ తరువాయి

నాయకుడు అంటే పరిస్థితులు ఎలా మెరుగుపడతాయో చూడగలడు మరియు ఆ మెరుగైన దృక్పథం వైపు ప్రజలను సమీకరించేవాడు. నాయకులు తమ దృక్పథాన్ని నిజం చేసుకునేందుకు ప్రజలను ముందు ఉంచుతూ పని చేయవచ్చు. ప్రజలను ప్రేరేపించగలగడం మాత్రమే సరిపోదు — నాయకులు విజయం సాధించడానికి సానుభూతి కలిగి ఉండాలి మరియు ప్రజలతో కనెక్ట్ అవ్వాలి. నాయకులు ఒకే నేపథ్యం నుండి రావాల్సిన అవసరం లేదు లేదా అదే మార్గాన్ని అనుసరించాల్సిన అవసరం లేదు. భవిష్యత్ నాయకులు వాస్తవానికి మరింత వైవిధ్యంగా ఉంటారు, ఇది విభిన్న దృక్పథాలను తెస్తుంది. వాస్తవానికి, ఇతర వ్యక్తులు నా నిర్వచనంతో విభేదించవచ్చు. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే సంస్థలు వారి నాయకత్వ నిర్వచనంతో అంతర్గతంగా ఐక్యంగా ఉంటాయి. కానీ ఇక్కడి నాయకులు చెప్పిందే వేదమనే భ్రమలో వారు బ్రతుకుతూ వారికి బాకా కొట్టే వారిని కూడా అదే భ్రమల్లో బ్రతకేలా చేస్తున్నారు.ఇది ఇక్కడి అసలైన సిసలైన నాయకత్వం. "సంఘం" అంటే సమాజం లేదా సమూహం అని అర్థం. ఇది సాధారణంగా ఒకరితో ఒకరు అనుబంధం లేదా సాధారణ ఆసక్తులు లేదా లక్ష్యాలను పంచుకునే వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది. ఇది ఒక నిర్దిష్ట ప్రదేశంలో నివసించే ప్రజల సమూహాన్ని లేదా ఒకే విధమైన ఆసక్తులు లేదా అభిరుచులు గల వ్యక్తుల సమూహాన్ని సూచిస్తుంది.కానీ ఇక్కడ సంఘమంటే తమ కులానికి తమ అభిమతానికి అనుకూలంగా ఉన్న వారితోనే ఉన్నదానిని సంఘం గా గుర్తింపు తెచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారు కొందరు ఛాందస్వాదులు. ఖద్దరు చొక్కా అనేది నాయకులను, వారి సిద్ధాంతాలను మరియు ప్రజలతో వారికున్న సంబంధాన్ని గుర్తు చేస్తుంది.ఖద్దరు చొక్కా కేవలం ఒక వస్త్రం మాత్రమే కాదు, అది ఒక భావజాలం, ఒక ఉద్యమం, మరియు ఒక సాంస్కృతిక చిహ్నం.ఈ ఖద్దరు చొక్కాలు తమ లోపల పడిన చిల్లులను వదిలి ఇతరుల కు చిల్లులు ఎలా వేయాలనే విశాల దృక్పథంతో ఉన్నారన్నది అక్షర సత్యం గా నిలుస్తుంది.ఇక జర్నలిజం అంటే ప్రజలకు వార్తలు మరియు సమాచారాన్ని సేకరించడం, ధృవీకరించడం, విశ్లేషించడం మరియు అందించడం. ఇది ఒక వృత్తి మరియు ఒక ప్రక్రియ, ఇందులో సంఘటనలు, వాస్తవాలు, ఆలోచనలు మరియు వ్యక్తుల పరస్పర చర్యలపై నివేదికలను ఉత్పత్తి చేసి, పంపిణీ చేయడం జరుగుతుంది.జర్నలిస్టులు సమాజానికి సేవ చేయడానికి, నిజాయితీగా, నిష్పాక్షికంగా మరియు బాధ్యతా యుతంగా వ్యవహరించాలి. దానినే వృత్తిపరమైన నైతికత అంటారు. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం బ్రోకరిజం మారి ఒక. వైపు తమ బ్రతుకులను ఛిద్రం చేసుకుంటూ తమతో పాటు అందరి జీవితాల్ని ఛిద్రం చేయాలని చూస్తున్న సంఘటన లే నేడు అధికంగ కనిపియిస్తున్నాయి.కారణం అక్షరజ్ఞానం ఉండదు,సభ్యత సంస్కారం లేని సమాజం పట్ల ,కనీస అవగాహన లేకుండా సంపాదన కు చాలా సులువైన మార్గమనే విధానాన్ని తీసుకువచ్చి జర్నలిజాన్ని పూర్తిగా బ్రోకరిజం, యర్నలిజం గా మార్చారు...మారుస్తూనే ఉన్నారు మేధావిముసుగు వేసుకున్న ముష్టినాయకులు, ముష్టి జర్నలిస్టులు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్తంభం" అనేది ఒక రూపకం, ఇది సాధారణంగా ప్రజాస్వామ్యంలో మీడియా పాత్రను సూచిస్తుంది. ఇది శాసనసభ, కార్యనిర్వాహక శాఖ, న్యాయవ్యవస్థలతో పాటు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా పరిగణించబడుతుంది.రాజ్యాంగ వ్యవస్థలు పరస్పర సహకారంతో, ఏ ఆధిపత్య పోరూ లేకుండా పని చేయడం ద్వారా మన ప్రజాస్వామ్యంలోని మూడు స్తంభాలకు శోభ చేకూరుతుంది. చివరిది, నాల్గవ స్తంభం అయిన మీడియా ప్రజాస్వామ్య విలువలను చాటడంలో కీలక పాత్ర వహిస్తుంది. ఈ నాలుగు స్తంభాలు రాజ్యాంగబద్ధంగా, పరస్పరం చేదోడు వాదోడుగా ఉండాలి కాని, ఒకరి పరిధిని మరొకరు అతిక్రమించకూడదు. కానీ విభజిత నవ్యాంధ్రప్రదేశ్ లో జర్నలిజం అడ్డుగా పెట్టుకుని నాయకులు గా చెలామణి అవుతున్న వారు అన్నిటికీ మూలమైనది నాలుగో స్తంభం జర్నలిజం అంటుంటే ఈ నేటి నాయకులు నాలుగో స్తంభం విలువను దిగజార్చుతూ మిగిలిన మూడు స్తంభాల వద్ద మోకరిల్లి నాలుగో స్తంభం పరువును నిలువునా తీసేస్తున్నాయి. అలా కాకపోతే ఖాకీల, ఖద్దర్ కలహాల కుంపట్లను సైతం కలంతో కడిగిపారేసే స్థాయి నుంచి మమ్మల్ని కాపాడండి వారు అది మేము ఇది,మేమే కారణ జన్ములని వారు కాదని కారు కూతలు కూస్తూ చీమల పెట్టిన పుట్టలో పాములు దూరినట్లు వ్యవహరించడం ఎంత సిగ్గుచేటో అవగతం చేసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. కాగితాల రూపంలో సత్యాలు కనపడుతున్న వాటన్నింటినీ అసత్యాలని ఖాకీల దగ్గర కీచులాట పెడుతున్న ఈ కళంకితులకు కాలమే సమాధానం తప్పక చెబుతుందని ఆశించాలి.

## హైదరాబాద్ మాదిరిగానే అమరావతి అభివృద్ధి

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి ఏపీ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, పరిశ్రమలకు అనుకూలమైన వాతావరణం కల్పిస్తోందని ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఫిక్కీ) ప్రశంసించింది. విజయవాడలో ఈరోజు జరిగిన ఫిక్కీ జాతీయ కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు ప్రతినిధులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఫిక్కీ ప్రతినిధులు ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు.సమావేశంలో ఫిక్కీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న పారిశ్రామిక విధానాలు, తీసుకుంటున్న చర్యలు పరిశ్రమల అభివృద్ధికి ఎంతగానో దోహదపడుతున్నాయని కొనియాడారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల (ఎంఎస్ఎంఈ) విషయంలో చంద్రబాబు నేతృత్వంలోని ప్రభుత్వం చూపుతున్న చొరవను వారు ప్రత్యేకంగా అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న "స్వర్ణాంధ్ర విజన్ 2047" లక్ష్యాలను సాకారం చేసేందు కు తమవంతు సంపూర్ణ మద్దతు ఉంటుందని ఫిక్కీ జాతీయ కార్యవర్గం ప్రభుత్వానికి హామీ ఇచ్చింది.

అనంతరం ముఖ్య మంత్రి చంద్రబాబు మాట్లాడుతూ, గతంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు ప్రపంచీకరణకు (గ్లోబలైజేషన్) పచ్చజెండా ఊపడం వల్లే దేశ ఆర్థిక వ్యవస్థ గాడిన పడిందని తెలిపారు. పీవీ నరసింహారావు ఆ నిర్ణయం కొన్ని తప్పనిసరి పరిస్థితుల్లో తీసుకున్నారని కొందరు చెబుతున్నప్పటికీ, ఆ చర్య దేశానికి ఎంతో మేలు చేసిందని చంద్రబాబు వ్యాఖ్యా నించారు. ప్రస్తుతం సాంకేతిక పరిజ్ఞానం శరవేగంగా అభివృద్ధి చెందుతోందని, మనం ఇప్పుడు క్వాంటమ్ కంప్యూ టర్ వంటి ఆధునిక సాంకేతికతల గురించి మాట్లాడుకుంటున్నామని ఆయన అన్నారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఫిక్కీ వంటి సంస్థలు దేశ పారిశ్రామిక ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ఈ సందర్భంగా గుర్తు చేశారు. గతంలో తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు పారిశ్రామికవేత్తలతో మాట్లాడి రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు అనేకసార్లు దావోస్ వంటి ప్రపంచ ఆర్థిక సదస్సులకు హాజరయ్యానని చంద్రబాబు గుర్తు చేసుకున్నారు. "ఒకప్పుడు వ్యాపారవేత్తలతో రాజకీయ నాయకులు పెద్దగా మాట్లాడే వా రు కాదు. దావోస్ వెళ్తామంటే, ప్రజల్లో తప్పుడు సంకే తాలు వెళ్తాయని వద్దని సలహా ఇచ్చేవారు. అయినా నేను వెళ్ళాను, పారిశ్రామికవేత్తలతో చర్చించి రాష్ట్రానికి పెట్టుబ డులు తీసుకురావడానికి ప్రయత్నించాను" అని ఆయన తన అనుభవాలను పంచుకున్నారు. రాష్ట్ర సమగ్రాభివృద్ధికి పారిశ్రామిక ప్రగతి కీలకమని, ఆ దిశగా ప్రభుత్వం అన్ని చర్యలూ తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.

# ‘బాబు ష్యూరిటీ..మోసం గ్యారెంటీ’

మొదటిపేజీ తరువాయి

చంద్రబాబునాయుడు ఈ వ్యతిరేకత మధ్య, ప్రజలకు మంచి చేయాల్సింది పోయి, ప్రజలను తప్పు దోవ పట్టించాలని చూస్తున్నారు. అందుకే ఈరోజు రాష్ట్రంలో డైవర్షన్ పాలిటిక్స్‌తో పాటు, అణిచివేత చూస్తున్నాం. రెడ్‌బుక్ పాలన చూస్తున్నాం.గత వైయస్సార్‌సీపీ ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వం మధ్య స్పష్టంగా తేడా కనిపిస్తోంది. మన 5 ఏళ్ల పాలనలో వివక్ష లేకుండా పథకాలు అందించాం. పార్టీ చూడకుండా మంచి చేశాం.అదే ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంలో కనిపిస్తోంది ఏమిటంటే, కేవలం రెడ్‌బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ, విచ్చలవిడిగా అన్యాయాలు కనిపిస్తున్నాయి.మన ప్రభుత్వంలో ఎప్పుడూ చూడని విధంగా విద్య, వైద్యం, వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులతో పాటు, పాలనలో పూర్తి పారదర్శకత చూపాం. దిశ యాప్ ద్వారా మహిళలకు రక్షణ కల్పించాం.

ఇలా ఎన్నో మార్పులు చూశాం.కానీ చంద్రబాబు ఈ ఏడాది పాలనలో మోసం, దగా తప్ప ఏమీ లేదు. ఎన్నికల ముందు ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా నిలబెట్టుకోలేదు. ఈ ప్రభుత్వం వచ్చి ఏడాది పూర్తవుతుంది. ఏడాది పాలనలో చంద్రబాబు వల్ల ప్రతి కుటుంబానికి జరిగిన నష్టం ఎంత? ఈ ఏడాది కూడా పథకాలు లేవు కాబట్టి, ఇంకా ఎంత నష్టం జరుగుతోంది. మరోవైపు మన ప్రభుత్వం ఉండి ఉంటే, ఎంతెంత ప్రయోజనాలు అనేది చెప్పాలి.చంద్రబాబు మోసాలపై ప్రజలను చైతన్యం చేయాలి. చంద్రబాబు తానిచ్చిన హామీల రిబ్బన్ కూడా కట్ చేయకుండా, అన్నీ అమలు చేశామని చెబుతున్నాడు. ఎవరైనా ప్రశ్నిస్తే, నాలుక మందం అంటున్నాడు. ఈరోజు ఇక్కడ ఒక కార్యక్రమం ప్రారంభం. చంద్రబాబు మ్యానిఫెస్టోలో ఏం చెప్పాడు? ఇప్పుడు ఎలా మోసం చేస్తున్నాడు? అన్నింటిపై గ్రామ గ్రామాన, తీసుకుపోయేదే ఈ కార్యక్రమం.దీని పేరు.. ‘రీకాలింగ్ చంద్రబాబూస్ మ్యానిఫెస్టో’. అదే తెలుగులో.. ‘చంద్రబాబు మ్యానిఫెస్టోను గుర్తుకు తెస్తూ..’ఎన్నికల ముందు చంద్రబాబు ఏమన్నాడు? జగన్ చేస్తున్నవే కాకుండా. అంతకు మించి ఇస్తానన్నాడు. జగన్‌కన్నా ఎక్కువ చేస్తానన్నాడు. ఆ మాటలు చెప్పడమే కాకుండా, ప్రతి ఇంటికి తన నాయకులు, కార్యకర్తలను పంపించి.. ఆ కుటుంబం వద్దనే వారు కూర్చుని, మిస్డ్ కాల్ ఇప్పించారు. దాంతో ఓటీపీ వచ్చింది. దాన్ని ఎంటర్ చేయగానే, ఆ కుటుంబంలో ఎవరెవరికి ఏ పథకం వర్తిస్తుంది. దాని వల్ల ఎంతెంత వస్తుంది? అన్న వివరాలతో బాండ్ వస్తుంది.దానిపై ఏమని ఉంటుంది అంటే..– చంద్రబాబునాయుడు అనే నేను, మన రాష్ట్ర ప్రజలు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని, త్రికరణ శుద్ధిగా ప్రతిజ్ఞ చేస్తున్నాను. అంటూ ఆయన, పవన్‌కళ్యాణ్ ఇద్దరూ సంతకం చేశారు. ఇంకా ఏయే పథకాల ద్వారా ఆ ఇంటికి ఎంతెంత వస్తుంది.. అంటూ పథకాలు వివరించారు. తల్లికి వందనం కింద ఇంత, అన్నదాతా సుఖీభవ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి.. ఈ పథకాల కింద మీరు అర్హులయ్యారు. మీకు 2024 జూన్ నుంచే ఆ మొత్తం అందుతుంది. అలా బాండ్లు ఇచ్చి, ప్రలోభాలు పెట్టి, పచ్చి మోసం చేశారు.అవన్నీ ఇప్పుడు ప్రజల్లో ప్రస్తావిస్తున్నాం. అందుకే ప్రజలంతా డిమాండ్ చేయాలి. మాకు జూన్ 2024 నుంచి ఇస్తామన్నావు. కానీ ఇవ్వలేదు. మాకు ఇంత బాకీ ఉన్నావు. మరి ఈ ఏడాది ఎప్పుడిస్తున్నావు? అంటూ ప్రజలు చంద్రబాబును నిలదీయాలి. అడగాలి. ఒకవైపు అన్ని పథకాలు ఎగ్గొట్టిన చంద్రబాబు, మరోవైపు ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా ఇవ్వడం లేదు. ప్రతి త్రైమాసికానికి ఇవ్వాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్. ఆరు త్రైమాసికాలు పెండింగ్. అలా రూ.700 కోట్ల చొప్పున మొత్తం రూ.4200 కోట్లు. కానీ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. – మరోవైపు వసతి దీవెన కింద ఏటా రూ.1100 చొప్పున రెండేళ్లకు రూ.2,200 కోట్లు. పెండింగ్.

ఆరోగ్యశ్రీ. నెలకు రూ.300 కోట్లు. అలా ఏడాదికి రూ.3,600 కోట్లు బకాయిలు. దీంతో నిరుపేదలకు పథకంలో వైద్య సేవలు అందడం లేదు. ఆరోగ్య ఆసరా లేనే లేదు.– చేయూత, ఆసరా.. ఇలా ఏ పథకం లేదు. వ్యవసాయం తిరోగమనం. ఎక్కడా పంటలకు కనీస గిట్టుబాటు ధర లేదు. ఆర్బీకేలు నిర్వీర్యం అయిపోయాయి. ఉచిత పంటల బీమా లేదు. ఇన్‌పుట్ సబ్సిడీ లేనే లేదు.వీటన్నింటి మధ్య.. మనం రీకాలింగ్ చంద్రబాబు మ్యానిఫెస్టో కార్యక్రమం మొదలు పెడుతున్నాం. ఈ కార్యక్రమాన్ని 5 వారాలు చేద్దాం.తొలుత పార్టీ రీజినల్ కోఆర్డినేటర్లు. పార్టీ జిల్లా అధ్యక్షులు.క్యూఆర్ కోడ్ స్కాన్ చేస్తారు. ఆ తర్వాత రెండు బటన్లు నొక్కితే, చంద్రబాబు మ్యానిఫెస్టో, బాండ్లు వస్తాయి. మరో బటన్ నొక్కితే, ఒక్కో కుటుంబం ఎంతెంత నష్టపోయిం దో వస్తుంది.రెండో దశలో నియోజకవర్గ స్థాయిలో, మూడో దశలో మండల స్థాయిలో క్యూఆర్ కోడ్ ఆవిష్కరణ. ఆ స్థాయి నాయకుల ప్రెస్‌కాన్ఫరెన్స్.నాలుగో దశలో గ్రామస్థాయిలో క్యూఆర్ కోడ్ స్కాన్ చేయాలి. అందరికీ అర్థమయ్యేలా వివరించాలి. ఇందులో గ్రామ కమిటీలను ఇన్‌వాల్వ్ చేయాలి.ఈ ప్రక్రియ కొనసాగుతున్నప్పుడే ఎక్కడైనా మండల, గ్రామ కమిటీల ఏర్పాటు పూర్తి కాకపోతే.. దాన్నీ పూర్తి చేయాలి. 5 వారాల ఈ కార్యక్రమం జరిగే నాటికి గ్రామస్థాయిలో కూడా అన్ని కమిటీల ఏర్పాటు పూర్తి కావాలి.చంద్రబాబు పచ్చి మోసాలు ప్రజలకు వివరించడమే మన ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.క్యూఆర్ కోడ్ స్కాన్ చేయగానే.. ప్రజాగళం. సూపర్‌సిక్స్, సూపర్ సెవెన్ హామీలు వస్తాయి. అంతే కాకుండా చంద్రబాబు చేసిన దగా, పచ్చి మోసం వివరాలు కూడా వస్తాయి. గత ఏడాది ఇవ్వకుండా ఎగ్గొట్టింది ఎంత? ఇక ఈ ఏడాది రావాల్సిన మొత్తం ఎంత? అనేది కూడా తెలుస్తుంది.అన్ని పథకాల ద్వారా ఆ ఇంటికి (పథకాల వారీగా) నెలకు ఎంతెంత చొప్పున, ఏడాదికి ఎంత వస్తుంది?. అలా 5 ఏళ్లలో ఆ ఇంటికి మొత్తం ఎంత నగదు అందుతుంది.. అని చెబుతూ సంతకాలు చేసి మరీ ప్రతి ఇంటికి బాండ్ పంపారు. కానీ ఒక్క రూపాయి కూడా అందలేదు. ఆ బాండ్ల మీద చంద్రబాబు, పవన్‌కళ్యాణ్ ఫోటోలతో పాటు, వాటిపై పార్టీ నాయకుల సంతకాలు పెట్టి, ఇంటింటా పంచారు. మీ ఇంటికి టీడీపీ నాయకులు రాగానే నిలదీయాలి. గత ఏడాది నుంచి ఇంత బాకీ. ఈ ఏడాది ఇంకా ఎంత రావాలి అనేది తెలియజేయాలి.– ఇవి కాకుండా, చంద్రబాబు గత ఎన్నికల్లో ఏం చెప్పాడు? పథకాల వారీగా వివరిస్తూ.. వాస్తవానికి ఇప్పుడు ఏం చేస్తున్నాడు?తల్లికి వందనం మొదలు ఉచిత బస్సు వరకు అన్నీ నేను మాట్లాడిన మాటలు.. పక్కనే చంద్రబాబునాయుడివి నాటి మాటలు చూపుతూ.. సూటిగా ప్రశ్నించేలా ఈ కార్యక్రమం ఉంటుంది.– ఏడాది గడిచింది. హనీమూన్ పీరియడ్ ముగిసింది. ఇక నుంచి యుద్ధం చేయాల్సిందే. కాబట్టి అందరినీ కలుపుకుపోవాలి. ప్రజలకు అందుబాటులో ఉండాలి.ఇది ఎమ్మెల్యే అభ్యర్థులకు చాలా కీలకం. ప్రజా సమస్యలు తెలుసుకోవాలి. వారికి అందుబాటులో ఉండాలి. ప్రజల సమస్యలపై పోరాడాలి. అప్పుడే మనం సత్తా చూపగలం. ప్రజా సమస్యలపై మనం పోరాడాలి. వారితో మమేకం కావాలి. ఎందుకంటే ఇది రాక్షస రాజ్యం. ప్రజలకు సమస్యలు పరిష్కారం కావడం లేదు. కలెక్టర్ల దగ్గరకు పోయినా, ప్రయోజనం ఉండడం లేదు. కాబట్టి, మనం ప్రతి చోటా, ప్రతి క్షణం ప్రజలతో మమేకం కావాలి. వారి సమస్యల పరిష్కారం కోసం చొరవ చూపాలి. కృషి చేయాలి.ఈనెల 4న ‘వెన్నుపోటు దినం’ బాగా చేశారు. మీ అందరికీ నా అభినందనలు. మొన్నటి యువతపోరు చాలా చోట్ల బాగా జరిగింది. వారందరికీ కూడా నా అభినందనలని "వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కొనియాడారు



## విశాఖ గాదిరాజు ప్యాలస్ లో ఈ నెల 27 నుండి 29 వరకు జరగనున్న కనెక్ట్ ఏపీ ఎక్స్పో టెక్ సెమినార్

### ఎక్స్పో నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



విశాఖలో మూడు రోజుపాటు నిర్వహిస్తున్న కనెక్ట్ ఏపీ ఎక్స్పో టెక్ 4 వ సెమినార్ కేబుల్ ఆపరేటర్స్, ఇంటర్నెట్ ప్రొవైడర్స్,డిజిటర్ మార్కెటింగ్ ప్రతినిధులు, డిజిటల్ సాంకేతిక రంగ వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని సెమినార్ నిర్వాహకులు బండారు కృష్ణమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా డాబాగార్డెన్స్ విజేఎఫ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో పాల్గొని కార్యక్రమ పోస్టర్ ను ఆవిష్కరించి అనంతరం మాట్లాడారు. ఈ నెల 27,28,29 తేదిలలో లాసన్స్ బే కాలనీ గాదిరాజు ప్యాలస్ లో కనెక్ట్ ఏపీ పేరిట టెక్ ఎక్స్పో ఏర్పాటు చెయ్యడం జరుగుతుందన్నారు. ఈ ఎక్స్పో లో ఇంటర్నెట్ ప్రొవైడర్స్, కేబుల్ టీవీ ఆపరేటర్స్, డిజిటల్ మార్కెటింగ్ ప్రతినిధులకు సంభందించిన అత్యాధునిక టెక్నాలజీ తో రూపొందిన అన్ని రకాల డ్రోన్స్, సీసీ టీవీస్, స్ప్లిసింగ్ మిషన్స్ ఇతర పరికరాలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ ఎక్స్పో గత 4 సంవత్సరాలు గా తాము కొనసాగిస్తున్నమన్నారు. మారుతున్నా టెక్నాలజీ కి అనుగుణంగా సాంకేతికతను అందిపుచ్చుకునేందుకు ఇది ఒక ప్రముఖ్యత గల వేదికగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రపంచదేశాలలో మారుతున్న అడ్వాన్స్ టెక్నాలజీ కి సమందించిన ప్రతీ ఒక్క పరికరం వినియోగదారులకు ఈ ఎక్స్పో లో దొరికే విధంగా అన్ని ప్రముఖ కంపినిల స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్టు పేర్కొన్నారు. శుక్రవారం నుంచి ఆదివారం వరకు నిర్వాహిస్తున్న ఈ ఎక్స్పో ను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం లో కేబుల్ ఆపరేటర్లు సుభద్రరాజు,గుంటూరు ప్రసాద్, చింతాడ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ ఏ 50ఎప్పటికీ గుణపాఠమే!

### బిజెపి బీసీ నేత మూల వెంకటరావు.

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



ప్రపంచం మొత్తం నిద్రిస్తున్న వేళ భారత మాత్రంమేలుకొన్నది అంటూ స్వాతంత్ర్యంసిద్ధించిన తోలి ఘడియలలోప్రధమ ప్రధాని నెహ్రూ పలికిన మాటలు'జనం' మరవక ముందే కేవలం 28ఏళ్ళకి మళ్ళీ ఒక్క కలం పోటుతోఆయన కుమార్తె ఇందిర గాంధి దేశాన్ని నియంతృత్వం కింద 1975 జూన్25 న నిద్రపుచ్చారని భారతీయ జనతా పార్టీ బీసీ నేత, వికసిత భారత్ జిల్లా కో కన్వీనర్ మూలవెంకటరావు పేర్కొన్నారు. స్వరాజ్య స్పృహమీద నీళ్ళు చల్లారని, అప్పుడప్పుడేజాతి జ్ఞాపకాలనుంచి నిష్కమిస్తున్నబ్రిటిష్ పాలనను మరొక సారి రుచిచూపించారన్నారు. అక్రమ అరెస్టులు, జైలు గోడల వెనుక ఆక్రందనలు, నడి రోడ్డు మీద లారీ తాండవాలు అన్నీ స్వరాజ్య సమర కాలాన్నిపునరావృత్తం చేసాయని, ఆనాడు పది చదివే బాలుడు నుండి 80 ఏళ్ల వృద్ధులు వరకు సంజయ్ గాంధీ కోటి పది లక్షల మందికి బలవంతపు కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు చేయించారని గుర్తు చేసారు. ఆ ప్రభావం నేటికీ దేశాన్ని వెంటాడుతోందని, అలాంటి అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు గడిచింది. ప్రజా స్వామ్యప్రియులంతా గుర్తు చేసుకోవాల్సినసందర్భమిది. చరిత్రను పునర్లిఖించడంప్రతి తరం బాధ్యత అని విశ్వసించేవారు గమనించివలసిన పరిణామం అని తాను విశ్వసిస్తున్నట్లు మూల వెంకటరావు ఓ ప్రకటన విడుదల చేశారు.

## పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెంచాలి: భీమిలి ఎమ్మెల్యే గంటా

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



నియోజకవర్గంలో కొత్తగా పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాధి అవకాశాలు పెరిగేలా కృషి చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎం.వి.పి. కాలనీలోని నివాసంలో బుధవారం ఏపీఐఐసీ అధికారులతో ఆయన సమావేశమయ్యారు. ఐటీ సహా వివిధ పరిశ్రమల కోసం మధురవాడ, ఆనందపురం తదితర ప్రాంతాల్లో సేకరిస్తున్న భూముల వివరాలను వారు తెలియజేశారు. ఇప్పటికే కేటాయించిన భూముల్లో ప్రతిపాదిత పరిశ్రమల స్థాపన.. వాటిలో కల్పించిన ఉద్యోగాలు వంటి అంశాలు ప్రస్తావించారు. భూములు తీసుకున్నప్పటికీ ఎలాంటి పరిశ్రమలు ఏర్పాటు చేయని పారిశ్రామికవేత్తలకు నోటీసులు ఇవ్వడం ద్వారా వాటిని స్థాపించేలా చేయాలని, లేని పక్షంలో పరిశ్రమలను పెట్టడానికి ఆసక్తిగా ఉన్న వారికి నిబంధనల ప్రకారం కేటాయించే అవకాశాలను పరిశీలించాలన్నారు . అదేవిధంగా పారిశ్రామిక జోన్ లలో రోడ్లు.. విద్యుత్.. నీటి సరఫరా.. తదితర మౌలిక సదుపాయాలు కల్పన గురించి చర్చించారు. ఏపీఈపీడీసీఎల్, ఆర్టీసీ, బి.ఎస్.ఎన్.ఎల్., జీవీఎంసీ తదితర సంస్థలకు భూ కేటాయింపుల గురించి వివరించారు. భూ సేకరణ, భూ కేటాయింపులు, పరిశ్రమల ఏర్పాటు వల్ల ఉపాధి కల్పన వివరాలతో నివేదిక అందించాలని గంటా సూచించారు. సమీక్షలో ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ ఎ.సింహాచలం, డిప్యూటీ జోనల్ మేనేజర్ హరిధర్, మేనేజర్ లోహిత్ కుమార్ పాల్గొన్నారు.

## ముఠా కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి

విశాఖ జిల్లాలో వివిధ షాపులలోను గోడౌన్స్ లోను పనిచేస్తున్న ముఠా కార్మికులకు పీఎఫ్ ఈఎస్ఐ ఇన్సూరెన్స్ తో కూడిన సమగ్ర చట్టం చేయాలని విశాఖ జిల్లా ముఠా వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఎం సుబ్బారావు డిమాండ్ చేశారు. ఈరోజు జగదాంబ సిఐటియు ఆఫీసులో విశాఖ జిల్లా ముఠావర్కర్ సీనియర్ 10వ మహాసభ జరిగింది. మహాసభల ప్రారంభ సూచకంగా సిఐటియు పతాకాన్ని యూనియన్ గౌరవాధ్యక్షులు వైరాజు ఆవిష్కరించారు. అనంతరం జరిగిన ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాల కాలంలో యూనియన్ గా చేసిన కార్యక్రమాల రిపోర్టును కార్యదర్శి ప్రవేశపెట్టగా సభ్యులు దానిపై చర్చించి ఆమోదం తెలిపారు. అనంతరం మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరైన సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కే ఎస్ వి కుమార్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాల వలన ముఠా కార్మికులకు ఉపాధికి రక్షణ లేకుండా పోతుందన్నారు. పనిలో ప్రమాదం జరిగితే కార్మికులకు ఏ విధంగాను నష్టపరిహారం అందడం లేదన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ముఠా కార్మికులకు లోడింగ్ అన్ లోడింగ్ కూలి రేట్లు పెంచాలన్నారు.లేబర్ కోడ్స్ రద్దు చేయాలని కోరుతూ దేశవ్యాప్తంగా అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జూలై 9వ తేదీన సమ్మె జరుగుతుందన్నారు ఈ సమ్మెలో ముఠా కార్మికులు యావన్మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. అనంతరం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ముఠా యూనియన్ నాయకులు మాట్లాడుతూ తమ సమస్యలపై చర్చించారు ముటా కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, సమగ్ర చట్టం చేయాలని సొంత ఇల్లు నిర్మాణానికి అవసరమైన స్థలాలు కేటాయించాలని తీర్మానం చేశారు. అనంతరం రాబోయే మూడు సంవత్సరాలకు నూతన కమిటీని ఎన్నుకున్నారు జిల్లా గౌరవ అధ్యక్షులుగా వై రాజు అధ్యక్షులుగా టీ పైడ్రాజు ప్రధాన కార్యదర్శిగా ఎం సుబ్బారావు లతోపాటు 20 మంది కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



## విశిష్ట రాజ్యాంగంతో విశ్వగురుగా అఖండ భారత్..- ప్రజాస్వామ్య స్ఫూర్తితో యువత ముందడుగు వేయాలి

**- రాజ్యాంగ ఔన్నత్యాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిదీ**

**- సంవిధాన్ హత్యా దివస్ ర్యాలీలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి, విజయవాడ:

విశిష్ట రాజ్యాంగంతో బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థతో భారత్‌కు విశ్వగురుగా ఎదిగే సత్తా ఉందని.. ఇందుకు ప్రతిఒక్కరూ ముఖ్యంగా యువత మద్దతుతో ముందడుగు వేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పిలుపునిచ్చారు.

దేశంలో అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ) విధించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బుధవారం సంవిధాన్ హత్యా దివస్ నేపథ్యంలో విజయవాడ పాత జీజీహెచ్ వద్ద జిల్లా అధికార యంత్రాంగం ఆధ్వర్యంలో ప్రత్యేక ర్యాలీని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు.. సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, అధికారులతో కలిసి ప్రారంభించారు. ప్రజాస్వామ్యం వర్ధిల్లాలి.. ప్రజాస్వామ్యాన్ని మరింత బలోపేతం చేద్దాం.. చీకటి రోజులు రానివ్వం.. రానివ్వం, చేయీచేయీ కలుపుతాం.. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెబుతాం.. అంటూ ప్రజాస్వామ్య వాదులు, విద్యార్థులు, అధికారులు, సిబ్బంది చేసిన నినాదాలతో ఆసుపత్రి దారిపొడుగునా ర్యాలీ హోరెత్తింది. ప్రజాస్వామ్య స్ఫూర్తిని చాటిచెప్పేలా, ఎమర్జెన్సీ నాటి పరిస్థితులపై అవగాహన కల్పించేలా కళాకారుల ప్రదర్శనలు దేశభక్తిని, రాజ్యాంగ విలువల గొప్పదనాన్ని ప్రతిబింబింపజేశాయి. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతలు బలమైన, అత్యున్నత రాజ్యాంగాన్ని మనకు గొప్ప బహుమతిని ఇచ్చారని.. రాజ్యాంగ ఔన్నత్యంపై ముఖ్యంగా యువతలో అవగాహన పెంపొందించేందుకు, రాజ్యాంగ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్న విషయాన్ని తెలియజేసేందుకు సంవిధాన్ హత్యా దివస్.. ప్రజాస్వామ్య యాత్రను నిర్వహించినట్లు తెలిపారు. ఎమర్జెన్సీ పరిస్థితులు భావప్రకటనా స్వేచ్ఛకు, ప్రాథమిక హక్కులకు ఎలా భంగం కలిగించాయో, మానవ హక్కుల ఉల్లంఘనకు ఏ విధంగా కారణమయ్యాయనే విషయాలపై అవగాహన కల్పించడం జరుగుతోందన్నారు. ఎన్నో ప్రాణ త్యాగాల ఫలితమైన స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.




**చీకటి రోజులు రాకూడదని గొంతెత్తుదాం: సీపీ ఎస్‌వీ రాజశేఖరబాబు**

ఎమర్జెన్సీ వంటి చీకటి రోజులు మరెప్పుడూ రాకూడదని గొంతెత్తుదామని.. ప్రజాస్వామ్య విలువలను కాపాడుకునేందుకు చేయీచేయీ కలుపుతూ ముందడుగు వేద్దామని పోలీస్ కమిషనర్ ఎస్‌వీ రాజశేఖరబాబు అన్నారు. ఎంతో శ్రమ, పరిశోధన చేసి బాబా సాహెబ్ డా. బీఆర్ అంబేద్కర్ ఎంతో ఘనమైన రాజ్యాంగాన్ని అందించారని, దురదృష్టవశాత్తు ఎమర్జెన్సీ విధించడం ప్రజలను కలచివేసిందని పేర్కొన్నారు. ఎందరో ప్రజాస్వామ్యవాదులు జైల్లో మగ్గాల్సిన పరిస్థితి ఎదురైందని.. ఇలాంటి సందర్భాలు మరెప్పుడూ రాకూడదని పేర్కొన్నారు. సహనశీల దేశంలో మానవ హక్కుల ఉల్లంఘన పరిస్థితి ఎదురుకాకూడదని సీపీ రాజశేఖరబాబు అన్నారు.

**ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు: రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు**

రాష్ట్ర సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు మాట్లాడుతూ 1975, జూన్ 25న దేశంలో అత్యవసర పరిస్థితి విధించారని.. దీంతో పౌర హక్కులు, పత్రికాస్వేచ్ఛ హరించబడిందని పేర్కొన్నారు. మన దేశం ప్రజాస్వామ్యానికి పెట్టని కోట అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు అహర్నిశలు కృషిచేద్దామని పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థ పరిఢవిల్లేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కృషిలో భాగంగా ఈ రోజు నుంచి ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నాయన్నారు.

కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య, జిల్లా యువజన సంక్షేమ అధికారి యు.శ్రీనివాసరావు, ఎన్ఎస్ఎస్ జిల్లా కోఆర్డినేటర్ డా. కొల్లేటి రమేష్, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పర్యాటక అధికారి ఎ.శిల్ప, డీఆర్‌డీఏ పీడీ ఏఎన్‌వీ నాంచారరావు, క్రీడల అభివృద్ధి అదికారి ఎస్ఏ అజీజ్, డీసీపీ కేజీవీ సరిత, వివిధ కళాశాలల విద్యార్థులు తదితరులు హాజరయ్యారు.

## తిరుపతినగరంలో పర్యటించిన చెప్కో అడ్వైజరీకమిటీ బృందం..!

### మురుగునీటి శుద్ధి విధానాన్ని ప్రశంసించిన బృంద సభ్యులు..

ప్రజా భూమి ,చంద్రగిరి: (తిరుపతి)

తిరుపతి నగరంలో భూగర్భ డ్రైనేజీ సమస్యల పరిష్కారం కొరకు డిల్లీ నుండి తిరుపతికి వచ్చిన కేంద్ర ప్రభుత్వ ప్రజారోగ్య , పర్యావరణ ఇంజనీరింగ్ సంస్థ (చెప్కో) అడ్వైజరీ కమిటీ ప్రతినిధులు బుధవారం ఉదయం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్యతో కలసి పలు ప్రాంతాల్లో పర్యటించారు. అమృత్ లో భాగంగా యుజిడి నెట్వర్క్ ప్రధాన పైప్ లైన్ మెయిన్ లైన్ సమస్యలను పరిష్కరించేందుకు ఢిల్లీ నుంచి మినిస్ట్రీ ఆఫ్ హౌసింగ్ అర్బన్ అఫైర్స్ అండ్ అమృత్ లోని చెప్కో విభాగం అడ్వైజరీ కమిటీ సభ్యులైన చౌరాసియా, అమిత్ లు తిరుపతికి చేరుకున్నారు. బుధవారం ఉదయం భూగర్భ డ్రైనేజి యుజిడి నెట్వర్క్ ప్రదాన సమస్యగా ఉన్న రేణిగుంట రోడ్డులో భూమిలోకి కుంగిన ప్రాంతాన్ని పరిశీలించారు. ప్రధాన పైప్ లైన్ చాలా కాలం క్రితం ఏర్పాటు చేశారని, ప్రధానంగా ఉన్న సమస్యలను, తదితర విషయాలను కమిషనర్ అడ్వైజరీ కమిటీ బృందానికి వివరించారు. అనంతరం సభ్యులు నెట్వర్క్ ప్రాబ్లం ఉన్న అన్ని ప్రాంతాల్లో పరిశీలించి సమస్య పరిష్కారం కొరకు చేయాల్సిన ఏర్పాట్లపై నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ అధికారులతో చర్చించారు. అలాగే తూకివాకం వద్ద నున్న మురుగునీటి శుద్ధి కేంద్రాన్ని పరిశీలించారు. నగరం నుండి మురుగునీరు వస్తున్న విధానం, శుద్ధి చేయడం, పరీక్షలు చేసిన అనంతరం నీటిని తిరిగి వినియోగించే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ మురుగునీటి శుద్ధి విధానాన్నిఇంజినీరింగ్ అధికారులు వివరించారు. ఇక్కడ శుద్ధి చేసిన నీటిని రెండు విధాలుగా వినియోగిస్తామని తెలిపారు. శుద్ధి చేసిన నీటిని కొంత భాగం ల్యాంకో ఫాక్టరీ కి, కొంత నీటిని చుట్టుపక్కల ఉన్న వ్యవసాయ భూములకు వినియోగించడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కమిటీ సభ్యులు రైతులతో మాట్లాడి పలు విషయాలు తెలుసుకున్నారు. మురుగునీటి శుద్ధి విధానం బాగుందని ఈ మొత్తం విధానాన్ని డాక్యుమెంట్ రూపంలో రూపొందించాలని అధికారులకు సూచించారు. అడ్వైజరీ కమిటీ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ గోమతి, డి.ఈ. రమణ, ఏ.ఈ. శిల్ప, మస్తాన్, తదితరులు ఉన్నారు.



## ఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్ట్ అభివృద్ధి లో భాగంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం...

### రాష్ట్ర పర్యాటక సంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి, రాజమహేంద్రవరం

అఖండ గోదావరి పర్యాటక ప్రాజెక్టు అభివృద్ధిలో భాగంగా హేవలాక్ వంతెన పునర్నిర్మాణం, ఆధ్యాత్మిక కేంద్రంగా పుష్కర్ ఘాట్ల అభివృద్ధి చేయనున్నట్లు రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. స్థానిక పుష్కర్ ఘాట్ వద్ద బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాసు తో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఉభయ గోదావరి జిల్లా ప్రజలు ఎంతో పోరాట పటిమ సాధించుకొని అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. కేవలం గోదావరి జిల్లా కే కాక కడియం లంక, హెవలాక్ బ్రిడ్జి నిర్మాణాన్ని అనుసంధానిస్తూ బ్రిడ్జి లంక పైన పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తామని అన్నారు. కడియాపు లంక నర్సరీలను ప్రపంచ పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దటం జరుగుతుందని అన్నారు. నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చే విధంగా అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు. ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి డిపిఆర్ నివేదిక తయారు చేసుకొని కేంద్ర మంత్రివర్యులు గజేంద్ర సింగ్ షెకావత్ అనుమతితో సుమారు రూ.94 కోట్ల 44 లక్షల నిధుల అంచన వ్యయం తో అఖండ గోదావరి ప్రాజెక్ట్, గోదావరి పరివాహక ప్రాంతాల అభివృద్ధి కి శ్రీకారం చుట్టటం జరిగిందని ఆయన అన్నారు. ఎంతోమంది ఆలోచనలు, ఆచరణలు అంది పుచ్చుకొని కార్యరూపం దాల్చిందని అన్నారు. జూన్ 26వ తేదీ అఖండ గోదావరి ప్రాజెక్ట్ కు కేంద్ర పర్యాటక మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, ఎంపీ పురందదరేశ్వరి ఆధ్వర్యంలో సంయుక్తంగా శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు . అనంతరం బొమ్మూరు సెంటర్ నందు ఏర్పాటు చేసిన సైన్స్ మ్యూజియం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అనంతరం ఫారెస్ట్ అకాడమీ కి కూడా శంకుస్థాపన చేస్తారు. ఇది పూర్తిగా ప్రజల సంక్షేమ కార్యక్రమం అని ఆయన అన్నారు.రాజమండ్రి అర్బన్ శాసనసభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) మాట్లాడుతూ గోదావరి జిల్లాల ప్రజల చిరకాల వాంఛ అయిన అఖండ గోదావరి పరివాహక ప్రాంత అభివృద్ధి ప్రాజెక్టు నేడు కూటమి ప్రభుత్వం ద్వారా సహకారం అవుతుందని తెలిపారు.



హెవెలాక్ బ్రిడ్జి పునర్నిర్మాణం, పుష్కర గట్ల అభివృద్ధి అన్ని రాబోయే పుష్కరాలను దృష్టిలో ఉంచుకొని అభివృద్ధి చేయడమే కాకుండా , భవిష్యత్తులో టూరిజం హబ్ గా రూపుదిద్దాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, పార్లమెంటు సభ్యురాలు దగ్గుబాటి పురందేశ్వరి, మంత్రి కందుల దుర్గేష్, పూనుకున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్టుని అమలు చేయటం గోదావరి జిల్లా ప్రజలకి ఎంతో ఆనందాన్ని ఇస్తున్న విషయం అన్నారు. టూరిజం హబ్ గా అభివృద్ధి అనంతరం అనేక ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని ఆయన అన్నారు. పర్యాటక రంగంలో తక్కువ పెట్టుబడి పెట్టడం ద్వారా ఎక్కువ ఆదాయం వస్తుందని, పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ఉభయగోదావరి జిల్లాలను అనుసంధానం చేయు నిర్మాణానికి పూనుకున్న రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక శాఖ మంత్రి ఔన్నత్యానికి ఈ సందర్భం నిదర్శనమని ఆయన అన్నారు. టెక్నాలజీ పరంగా అన్ని జాగ్రత్తలు తోనే ప్రాజెక్టు నిర్మాణం పటిష్టంగా పూర్తి చేయడం జరుగుతుందని ఆయన తెలియజేశారు. పాత్రికేయ మిత్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యి వాస్తవాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిందిగా ఆయన కోరారు. నగరంలో మురికి నీరు కలుషితం కాకుండా అమృత సరోవర్ అనే పథకంతో మూడు కోట్ల రూపాయలతో ప్రాజెక్టు చేపట్ట వలసిన ఆవశ్యకత ఉందని ఆయన అన్నారు.అనంతరం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను మంత్రి కందుల దుర్గేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ డి నరసింహా కిషోర్, రెవెన్యూ, పోలీసు, ఆర్ ఎమ్ సి, పర్యాటక, తదితర శాఖల అధికారులతో కూడి పరిశీలించారు

## 21వ వార్డులో జీవీఎంసీ కమిషనర్ విస్తృత పర్యటన

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి


విశాఖ నగర పరిశుభ్రతకు ప్రాధాన్యతను ఇవ్వాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ ప్రజా ఆరోగ్యపు అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 3వ జోన్ 21వ వార్డు చిన్న వాల్తేరు లోని మసీదు వీధి ,విజయనగర్ కాలనీ ,నేతాజీ నగర్, కొయ్య వీధి ,చిన్న వాల్తేర్ అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో విస్తృతంగా పర్యటించారు.

ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ నగర పరిశుభ్రత కాలువలోని వ్యర్థాల తొలగింపు మొదలైనవి ప్రతిరోజు విధిగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. 21వ వార్డులో పలుచోట్ల కాలువలలో పారుతున్న మురుగునీటిని పరిశీలించి నిత్యం కాలువలు శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులోని ఉన్న పుష్కార్టను పరిశీలించి వాటిని అన్నిచోట్ల వినియోగించేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమిషనర్ కె. శివప్రసాద్ ను ఆదేశించారు. కొయ్య వీధిలోని ప్రధాన కాలువలోని జరుగుతున్న పూడిక తీత పనులను పరిశీలించి వర్షాకాలంలో గెడ్డలు పొంగిపొరలకుండా కాలువలోని వ్యర్థాలు లేకుండా ఎప్పటికప్పుడు పూడిక తీత పనులు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఈ. ఎన్ .వి .నరేష్ కుమార్ కు కమిషనర్ ఆదేశించారు. మసీద్ వీధిలోని కాలువలు, రోడ్లు పై భవన నిర్మాణ వ్యర్థాలను గమనించి వాటిని యుద్ధ ప్రాతిపదికపై తొలగించి వాటి ఫోటోలను అప్లోడ్ చేయాలని ప్లానింగ్ కార్యదర్శిని ఆదేశించారు. కొత్తగా భవనాలు నిర్మిస్తున్న భవన నిర్మాణదారులు వారి



భవనాలు పూర్తి అయ్యేవరకు ఆయా భవన నిర్మాణాలను పూర్తిగా కప్పి ఉంచాలని, అలాగే భవన నిర్మాణ సామాగ్రిని రోడ్లపై వేయకుండా భవనాల కాంపౌండ్ వాల్ లోపల వేసేలా చర్యలు చేపట్టాలని జోనర్ కమిషనర్ ను ఆదేశించారు. అనంతరం చిన్న వాల్తేరు లోని మెంటల్ హాస్పిటల్ వద్ద ఉన్న అన్న క్యాంటీన్ పరిశీలించి ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్లో పరిశుభ్రతతో పాటు వేడివేడిగా ఆహారాలను అందించాలన్నారు. రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్.వినియోగించుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీశారు. వాష్ బేసిన్లు, టాయిలెట్లు , పరిసరాల పరిశుభ్రత,టోకెన్ సిస్టం, వడ్డింపులను స్వయంగా పరిశీలించి అన్న క్యాంటీన్లోని విధులు నిర్వహిస్తున్న వారికి సకాలంలో జీతాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. నిత్యం వేడి ఆహార పదార్థాలను ప్రజలకు అందించాలని నిర్వాహకులకు సూచించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ ప ఏ ఎమ్ ఓ హెచ్- బి .ప్రసాద రావు, కార్యనిర్వాహక ఇంజనీరు గంగాధర్, సుధాకర్ ,పద్మావతి, ఉప కార్య నిర్వహక ఇంజనీరు విల్సన్, ఏపీడి రాము, శానిటరీ ఇన్స్పెక్టర్ గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో చండీహెూమం

భీమవరం ప్రజా భూమి

అమావాస్య సందర్భంగా శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి దేవస్థానం లో బుధవారం చండీహెూమం ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మ శ్రీ మద్దిరాల మల్లికార్జున శర్మ, వేదపారాయణ దారులు నిర్వహించినారు. 60 దంపతులు ఈ హెూమం లో పాల్గొన్నారని ఆలయ సహాయ కమిషనర్ బుద్ధ మహాలక్ష్మి నగేష్ పేర్కొన్నారు.

## కండ్రికగూడెం, అచ్చియ్యపాలెంలలో "పొలం పిలుస్తోంది"

ప్రజాభూమి, బుట్టాయ గూడెం.



మండలంలోని అంతర్వేది గూడెం, ఖండ్రిక గూడెంలలో మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాలను నిర్వహించారు. జిల్లా వ్యవసాయాధికారి ఎస్. కె.హబీబ్ భాషా బుధవారం మండలంలోని అచ్చియ్య పాలెం, కండ్రిక గూడెంలలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఖండ్రిక గూడెం, అంతర్వేది గూడెం ఆర్.బి.కెలలో నిర్వహించిన పొలం పిలుస్తోంది కార్యక్రమం లలో పాల్గొన్నారు. రైతులకు 90% సబ్సిడీ పై వరి విత్తనాలు అంద చేశారు. రైతులకు పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యతను వివరించారు . ఎడిఎ బుజ్జిబాబు మాట్లాడుతూ పి.యం కిసాన్, అన్నదాత సుఖీ భవ కార్యక్రమాలపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం పచ్చి రొట్ట ఎరువులు వేసిన పొలాలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఎం. ప్రియాంక, ఏపీసీన్ఫ్ హుస్సేన్ స్టాఫ్, ఆర్ ఎస్ కె సిబ్బంది వంశీ, రవి, రాజు, పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## బిజెపి జిల్లాస్థాయి మీటింగ్ తరలి వెళ్లిన జీలుగుమిల్లి నాయకులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి




కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విధంగా 50 సంవత్సరాల క్రితం జరిగినటువంటి ఎమర్జెన్సీ పాలనపైన ఏలూరులో జరిగిన జిల్లాస్థాయి సమావేశానికి కార్యవర్గ సభ్యురాలు బోరుగం వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో తరలి వెళ్లారు. ఇందిరాగాంధీ సమయంలో ప్రజలు ఎదుర్కొన్న సమస్యల పైన సమావేశ నిర్మింప చేశారు. తరలి వెళ్ళిన వారిలో జీలుగుమిల్లి మండల అధ్యక్షులు గుడ్ల రాంబాబు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శిలు, పి సుబ్బారెడ్డి, ఎన్ లక్ష్మణ్, బిజెపి జీలుగుమిల్లి మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు పైడిమర్ల కోటిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు అలవాల సోమిరెడ్డి, బుగ్గల శివరామకృష్ణ, వీరంకి బాలు లతోపాటు పలువురు వెళ్లారు.

## ప్రభుత్వ పథకాల పైన అవగాహన సదస్సు

### గ్రామసభలలో దోమలు పంపిణీ :ఎంపీడీవో అఖిల్




ప్రజా భూమి, జీలుగుమిల్లి

రెడ్డిగూడెం గ్రామం, అంకన్నగూడెం గ్రామ పంచాయతీ లలో దోమలు నెట్లో పంపిణీ చేసినట్లు ఎంపీడీవో అఖిల్ చెప్పారు. ధర్తీ ఆబా జనభాగిదారి అభియాన్ & పీఎం-జన్మన్ ప్రచార కార్యక్రమంలో భాగంగా, నేడు పీవీటీజీ జనాభా గల రెడ్డిగూడెం గ్రామంలో లబ్ధి పంపిణీ శిబిరం విజయవంతంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, సర్పంచ్, , మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామస్థులు పథకాలపై అవగాహన పొందారు. గ్రామస్థులు ఈ సందర్భంగా కొన్ని ముఖ్యమైన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. **గ్రామస్థుల వినతులు:**పుచ్చికపాడు నుండి రెడ్డిగూడెం వరకు రహదారి నిర్మాణంప్రాథమిక పాఠశాల భవనం మరమ్మత్తులుగ్రామానికి మొబైల్ నెట్‌వర్క్ అందుబాటులోకి తేవడం, జ్వరాల నివారణకు మొస్కిటో నెట్లు పంపిణీ చేయడం **శిబిరంలో అందించబడిన సేవలు:**ఆయుష్మాన్ భారత్ హెల్త్ కార్డ్స్ టీబీ & సికిల్ సెల్ వ్యాధుల స్క్రీనింగ్‌మాతృ వందన పథకం, పోషకాహార కిట్లుపీఎంజేజేబుక్ & పీఎం ఎస్బిఐ పథకాలపై అవగాహన మరియు దరఖాస్తుల స్వీకరణ గ్రామస్థుల అభ్యర్థనలను సంబంధిత శాఖల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.

## రైతులు రసాయనిక ఎరువులు తగ్గించాలి

### వ్యవసాయ శాఖ అధికారి డి ముత్యాలరావు




ప్రజాభూమి, కామవరపుకోట

తాడిచర్ల మరియు సాగిపాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమము మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు రైతులతో కలిసి వరి నారుమడులను పరిశీలించడం జరిగింది. అనంతరం నారుమడిలో సస్యరక్షణ చర్యలు గురించి తెలియజేయడం జరిగింది. స్థానిక రైతులు సాగు చేస్తున్న నవధాన్యాల పొలంను రైతులతో కలిసి పరిశీలించడం జరిగింది. ఈ విధంగా నవధాన్యాలు సాగు చేసి భూమిలో కలిగిన వలన భూమికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, భూమిలో కర్బన శాతం పెరుగుతుందని, పంటలకు కావలసిన పోషకాలు భూమి నుండి అందుతాయని, తద్వారా రసాయనిక ఎరువుల వినియోగం తగ్గుతుందని తెలిపారు. అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ పథకంలో భాగంగా సొంత భూమి కలిగిన ప్రతి రైతు కూడా ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని తెలిపారు. తాడిచర్ల సర్పంచ్ పసుమర్తి పార్థసారధి బాబు మాట్లాడుతూ వ్యవసాయ అనుబంధ శాఖల సేవలను ప్రతి వ్యవసాయ సాగు చేస్తూ అర్హత కలిగిన రైతులు తప్పనిసరిగా వినియోగించుకోవాలని తెలిపారు. అనంతరం వారి చేతులమీదుగా నవధాన్యాల కిట్లు రైతులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమములో , ఉప సర్పంచ్ శైలజ , వ్యవసాయ సహాయకులు లీలరాణి, సిందూర పశుసంవర్ధక శాఖ సహాయకులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మరియు గ్రామ రైతు హాజరైనారు.

## రోడ్డు ప్రమాదంలో పాస్టర్ కు తీవ్ర గాయాలు

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



మండలంలోని కొమ్ముగూడెంకు చెందిన పాస్టర్ ఎస్.కె. వెంకన్న బాబు(డేవిడ్) కు రోడ్డు ప్రమాదంలో తీవ్ర గాయాలయ్యాయి. జంగారెడ్డిగూడెం నుండి బుట్టాయగూడెం వైపు మోటార్ సైకిల్ పై వస్తున్న పాస్టర్ డేవిడ్ ను ఆటో డీ కొట్టడంతో డేవిడ్ మెడ భాగంలో తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రున్ని బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రికి తరలించగా, వైద్యులు పరీక్షించి వైద్య సహాయం అందించారు.

## వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదు: పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

ప్రజాభూమి,బుట్టాయగూడెం



వైద్య సిబ్బంది నిర్లక్ష్యాన్ని సహించేది లేదని పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజు అన్నారు. స్థానిక శ్రీ కరాటం రంగనాయకమ్మ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం ఎమ్మెల్యే బాలరాజు సందర్శించారు. ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే బాలరాజు అధ్యక్షతన ఆసుపత్రి అభివృద్ధి కమిటీ నియామకం, సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆసుపత్రికి సంబందించిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. రోగులకు సంబంధించి వైద్య సేవలలో, వసతులలో లోపాలుంటే తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సూచించారు. రానున్న వర్షాకాలంలో జ్వరాలు, అంటు వ్యాధులు సంక్రమించే అవకాశం ఉన్నందున ఏజన్సీలోని అన్ని గ్రామాల్లో వైద్యాధికారుల పర్యవేక్షణ ఉండాలన్నారు. అవసరమైన చోట వైద్య శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. ప్రజా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించి అందరు ఆరోగ్యంగా ఉండేలా నాణ్యమైన వైద్యాన్ని అందించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. కూటమి ప్రభుత్వం ప్రజలకి మెరుగైన వైద్యం అందించేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతోందన్నారు. బుట్టాయిగూడెం ఆసుపత్రిలో వైద్యుల పనితీరు, ఇతర విషయాల్లో పలు పిర్యాదులు వచ్చాయని, సిబ్బంది పని తీరులో గణనీయమైన మార్పులు అవసరమని అన్నారు. ఆ పిర్యాదలను దృష్టిలో ఉంచుకొని సిబ్బంది అందుబాటులో ఉంటూ రోగులకు మెరుగైన సేవలు అందించాలన్నారు. ఆసుపత్రి నూతన అభివృద్ధి కమిటీలో సభ్యులుగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్, కరాటం శ్రీకాంత్, కరిమికొండ శివాజీ, డాక్టర్ బి. వసుందర, కరాటం జయ శిరీష,పంచాయతీ కార్యదర్శి ఉప్పె దేవ ప్రియుడు ,ఎంపిడివో కె. జ్యోతి ఉన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి,జనసేన వీర మహిళ నడింపల్లి శివ గంగా భవాని పాల్గొన్నారు.

## మతసామరస్యంతో క్రైస్తవ సంఘాలు సామాజిక సేవ అందించాలి

### పోలవరం నియోజకవర్గ క్రైస్తవ సంఘాల జెఎసి

ప్రజాభూమి, బుట్టాయగూడెం.



క్రైస్తవ సంఘాలు మతసామరస్యంతో సామాజిక సేవ అందించాలని బుట్టాయి గూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అభిప్రాయం వ్యక్తం చేసింది. పోలవరం నియోజకవర్గం ఏడు మండలాల పాస్టర్స్ కార్యవర్గ సభ్యులు బుట్టాయిగూడెం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షతన కొమ్ముగూడెంలో పాస్టర్ స్టీఫెన్ బి సి ఎఫ్ మందిరములో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పలువురు పాస్టర్లు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో చర్చిలపై,పాస్టర్స్ పై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా పార్టీలకు అతీతంగా అందరూ ఒక్క తాటి పైకి రావడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నియోజకవర్గ వర్గంలోని ఏడు మండలాల పాస్టర్స్ కమిటీ అధ్యక్షులు వారి అభిప్రాయాలను తెలిపారు. జీలుగుమిల్లి మండల కమిటీ అధ్యక్షుడు ఎజ్రాశాస్త్రి, కొయ్యలగూడెం మండల కమిటీ అధ్యక్షుడు మల్లిపూడి దేవ సహాయం, స్థానిక చర్చి పాస్టర్ స్టీఫెన్ వాక్య సందేశం అందించారు. పాస్టర్ కె.దానియేలు ముగింపు సందేశాన్ని అందించగా కార్యక్రమం ముగింపు ప్రార్థన, ఆశీర్వదంతో ముగించారు. ఈ కార్యక్రమం పాస్టర్ నడిపించగా ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ బుట్టాయగూడెం అధ్యక్షుడు పలివెల దావీదు, జీలుగుమిల్లి అధ్యక్షుడు సాల్మన్ రాజు,కుక్కునూరు అధ్యక్షుడు జీవరత్నం, వేలేరుపాడు అధ్యక్షుడు నేతానీలు,పోలవరం అధ్యక్షులు పీటర్సన్, డేవిడ్ రాజు, టి నర్సాపురం అధ్యక్షుడు శామ్యూల్ రాజ్, కార్యవర్గాల సభ్యులు, పాల్గొన్నారు

## ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలి. సీపీఐ(ఎంఎల్)న్యూ డెమోక్రసీ.

ప్రజాభూమి, బుట్టాయగూడెం



ఏజెన్సీ ప్రాంతంలో మెరుగైన వైద్య సేవలు అందించాలని సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ పార్టీ కోరింది. ఈ మేరకు బుధవారం బుట్టాయగూడెం సామాజిక ఆసుపత్రిని సందర్శించిన పోలవరం శాసనసభ్యుడు చిర్రి బాలరాజుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా న్యూడెమొక్రసీ నేతలు మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాల్లో వర్షాల కారణంగా ప్రజలు మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ, కామెర్ల బారిన పడి, ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రోగులకు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించాలని , రక్త పరీక్షలు వెంటనే నిర్వహించి, మెరుగైన మందులు ఇవ్వాలని కోరారు. ఆదివాసి గ్రామాల్లో తరచుగా మెడికల్ క్యాంపులు నిర్వహించాలని అన్నారు. బుట్టాయగూడెం మండలం అల్లికాలువ దగ్గర నిర్మిస్తున్న ప్రభుత్వ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణం చేపట్టి నాలుగైదు సంవత్సరాలు కావస్తున్నా ఆసుపత్రి పనులు నత్తనడక నడుస్తున్నాయని, త్వరిత గతిన మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిని పూర్తిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో న్యూ డెమొక్రసీ నాయకులు కారం రాఘవ, తగరం బాబురావు, సరియం రామ్మోహన్, బన్నే వినోద్ మల్లం చలపతి, దాడి మారయ్య, మామిడి మురళి, తదితరులు పాల్గొన్నారు.

## బీఈడీ రికార్డుల మూల్యంకణాన్ని పరిశీలించిన వీసీ

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రికార్డుల మూల్యాంకనాన్ని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ పరిశీలించారు. ఉమ్మడి గోదావరి జిల్లాలోని ఆదికవి నన్నయ యూనివర్సిటీ పరిధిలోని 40 అనుబంధ విద్యా కళాశాలల మూడవ సెమిస్టర్ కు చెందిన రికార్డుల మూల్యాంకనం ప్రక్రియను యూనివర్సిటీ సెమినార్ హాలో ఈనెల 24 నుండి 27వ తేదీ వరకు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బీఈడీ అధ్యాపకులు ఉద్దేశించి వీసీ మాట్లాడుతూ సమాజానికి గురువుల అందించే బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉంటుందని, గురుతర బాధ్యతను ఎంతో సమర్థవంతంగా నిర్వహించాలని తెలిపారు. అన్ని విభాగాల కంటే ఎడ్యుకేషన్ విభాగానికి ఎంతో ప్రత్యేకత ప్రాధాన్యత ఉందని తెలియజేశారు. గురువులకు ఉండవలసిన మంచి లక్షణాలను తరగతి గదిలో బోధించాలని ఉత్తమ గురువుగా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన బాధ్యత బీఈడీ అధ్యాపకులపై ఉందన్నారు. అలాగే మూల్యాంకనానికి సంబంధించిన పలు సూచనలు సలహాలను అందించారు. విశ్వవిద్యాలయం నుండి వచ్చే ప్రతి సూచనను, ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి, విద్యా కళాశాల ప్రిన్సిపల్ డా. కె సుబ్బారావు మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్రం మంత్రి గజేంద్ర షకావత్ హాజరు.

### పోలీసు వ్యవస్థ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు

### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అఖండ గోదావరి ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, కేంద్రమంత్రి గజేంద్ర షెకావత్ హాజరుకానున్న నేపథ్యంలో జిల్లా యంత్రాంగం , పోలీసు వ్యవస్థ ఆధ్వర్యంలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టనున్నట్లు అధికారులను జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో అఖండ గోదావరి తదితర ప్రాజెక్టుల నేపథ్యంలో ముందస్తు ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ తో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి ప్రశాంతి మాట్లాడుతూ... గురువారం ఉదయం పుష్కర ఘాట్ లో అఖండ గోదావరి ప్రాజెక్టు కు శంకుస్థాపన చేస్తారని చెప్పారు. అనంతరం బొమ్మూరు లోని సైన్స్ మ్యూజియాన్ని మంత్రులు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభిస్తారన్నారు. అనంతరం దివాన్ చెరువులో అటవీ అకాడమీ భవనానికి శంకుస్థాపన చేస్తారని తెలియజేశారు. ఉప ముఖ్యమంత్రి, కేంద్ర మంత్రి ఇతర మంత్రుల, ప్రజా ప్రతినిధులు పర్యటన నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఎవరికి కేటాయించిన బాధ్యతను వారు సక్రమంగా నిర్వర్తించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. పర్యావరణ హితంగా కార్యక్రమాన్ని ప్లాస్టిక్ రహితంగా నిర్వహించాలని, మంచినీటికి ప్లాస్టిక్ సీసాలను వినియోగించకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని ఆర్ ఎమ్ సి అధికారులకు సూచనలు చేయడం జరిగింది. పుష్కర్ ఘాట్ లో ఈతగాళ్లను, రెస్క్యూ బోట్లను అందుబాటులో ఉంచాలని చెప్పారు. ఎలక్ట్రిక్ సేఫ్టీ సర్టిఫికెట్లను, డిజాస్టర్ సేఫ్టీ సర్టిఫికెట్లను తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.

జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ భద్రత విషయంలో పోలీసు అధికారులు చేపట్టే పటిష్ట భద్రత ఏర్పాట్లకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ టి. సీతారామమూర్తి, అడిషనల్ ఎస్పీ డి. మురళీకృష్ణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి సభ్య కార్యదర్శి ప్రొఫెసర్ శరత్ కుమార్, ఆర్డీవో ఆర్ . కృష్ణ నాయక్, జిల్లా అటవీ శాఖ అధికారి ప్రభాకర్ రావు, ఎస్ డి సి గెయిల్ ప్రేమ్ కుమార్, ఏపీ కాస్ట్ డైరెక్టర్ డాక్టర్ పి ఎస్ శ్రీనివాస్ బాబు, టూరిజం అధికారి పి వెంకటాచలం, డీఎంహెచ్వో, ఎస్ ఈ ఆర్ అండ్ బి, ఇతర జిల్లా శాఖల అధికారులు పాల్గొన్నారు.

## త్వరితగతిన అభివృద్ధి పనులు పూర్తి చేయాలి

### - ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

### - ఆర్ట్స్ కళాశాల ముఖద్వార అభివృద్ధి పనులు పరిశీలన

ప్రజాభూమి, రాజమహేంద్రవరం :



త్వరితగతిన ఆర్ట్స్ కళాశాల ముఖద్వార అభివృద్ధి పనులు పూర్తి చేయాలని రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఈ మేరకు బుధవారం ఆయన రుడా అధికారులు, పార్టీ నాయకులతో కలిసి అభివృద్ధి పనులను పరిశీలించారు. కళాశాలలో ఇంటర్నల్ రోడ్లు డ్రైనేజీల అభివృద్ధికి చేయాలని కళాశాల యాజమాన్యం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ దృష్టికి తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ రాజమండ్రి చరిత్ర ఉట్టిపడేలా తీర్చిదిద్దుతున్న ఆర్ట్స్ కళాశాల ముఖద్వార పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించారు. వచ్చే నెల మూడో వారంలో మంత్రి నారా లోకేష్ రాజమండ్రి వచ్చే అవకాశం ఉందని, ఆయన చేతుల మీదుగా వ ం ం ఖ ద ా ్వ ర ం ప్రా ర ం భ ో త్స వ ం చేయనున్నట్లు తెలిపారు. కళాశాల ఆవరణలో ఇంటర్నల్ రోడ్లు, డ్రైనేజీల అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అలాగే కళాశాల ఆవరణలోని మైదానంలో వర్షపు నీరు నిలిచిపోకుండా ఉండేలా డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయాలని రుడా అధికారులకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ సూచించారు. ఆయన వెంట తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

## ప్రత్తిపాడు నియోజకవర్గంలో వివిధ గ్రామాలకు చెందిన వ్యక్తులకు

# సీఎంఆర్ఎఫ్ నిధులను అందజేసిన పెద్దపాడు ఎమ్మెల్యే వరుపుల



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు నియోజక వర్గంలో వివిధ గ్రామాలకు చెందిన 12 మంది సీఎం ఆర్ ఎఫ్ లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా 13,95,118 రూపాయలు విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అందజేశారు.ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారుల కుటుంబ సభ్యులకు, ఆయా గ్రామాల ఎన్ డి ఏ కూటమి శ్రేణుల సమక్షంలో ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అనారోగ్యం బారిన పడిన కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించి, ఆదుకుంటున్న ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారికి నియోజవర్గ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు.

# ఆషాడ మాస ఏర్పాట్లపై సమీక్ష సమావేశం

ప్రజా భూమి ప్రతినిధి తుని

తుని మండలంలోని లోవ శ్రీతలంపులమ్మ అమ్మవారి దేవస్థానం నందు శ్రీ అమ్మవారి దేవస్థానమునకు ఆషాడమాసము మహోత్సవములు ఈ నెల 26 నుండి జులై 24 వరకు శ్రీఅమ్మవారి దర్శనమునకు భక్తులు లక్షల సంఖ్యలో వచ్చే అవకాశము ఉన్నందున వారికి కల్పించవలసిన వివిధ సౌకర్యముల నిమిత్తం దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి అధ్యక్షతన పోలీసు, రెవెన్యూ, పంచాయితీరాజ్, ఆరోగ్య, ఫైర్ ఇతర శాఖల ఉన్నతాధికారులతో సమీక్షాసమావేశమును సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమము లో తాసిల్దార్ జి వి ఎస్ ప్రసాద్, ఎంపీడీవో కేఎస్ నవీన్, తుని రూరల్ సీఐ చెన్నకేశవరావు, ఎస్సై బి కృష్ణమాచారి, తేటగుంట పి హెచ్ సి కి చెందిన ఎమ్మార్ ప్రసాద్ పాల్గొనిపలు విషయాలను చర్చించారు .

దేవస్థాన ట్రాఫిక్ నియంత్రణకు అత్యధిక ప్రాధాన్యతనిచ్చి ట్రాఫిక్ జామ్స్ లేకుండా చూచుట,పారిశుద్ధ్య విషయములో అత్యంత శ్రద్ధ వహించి దేవస్థాన ప్రాంగణము నందు పరిశుభ్రముగా ఉంచుటకు తగు చర్యలు, దేవస్థాన ప్రాంగణము నందు జూ దములు, మత్తుపానీయములు, నిషేదించి అటువంటి కార్యక్రమములు చేసిన వారిపై కఠిన చర్యలు గైకొనుట, దేవస్థాన ప్రాంగణము నందు భక్తులను మోసగించిన యెడల లేదా వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా చూచుట, భక్తులకు పూర్తిస్థాయిలో ఆతిధ్యము చూపించి వారితో మర్యాదపూర్వకముగా వ్యవహరించి తిరిగి దేవాలయము దర్శనమునకు వచ్చు విధముగా గ్రామస్తులు, సిబ్బంది వ్యవహరించినట్లు చూడాలన్నారు. ఈ కార్యక్రమమునకు దేవస్థాన ఉప కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి పి. విశ్వనాధరాజు అధ్యక్షత వహించారు.

# రౌతులపూడి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల కళాశాలలో అలంకార ప్రాయంగా శుద్ధ జలం మిషన్

ప్రజాభూమి రౌతులపూడి




రౌతులపూడి మండలంలోని ఏ.మల్లవరంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం కళాశాలలో శుద్ధ జలం మిషన్ అందని ద్రాక్ష పండ్ల వలె ఉంది. విద్యార్థులకు శుద్ధ జలం అందని ద్రాక్షగానే దర్శనమిస్తుంది. గత ప్రభుత్వంలో రూ 55 లక్షలతో నాడు నేడు పథకం ద్వారా పనులు చేశారు. దీనిలో భాగంగానే సుమారు రెండు లక్షల రూపాయలతో శుద్ధ జలం మిషన్ ను సమకూర్చారు. 2020 నుండిఈ మిషన్ కు విద్యుత్ సౌకర్యం కల్పించలేదు. నేటి వరకు దీనిని వినియోగంలోకి తీసుకురాలేదు. పాఠశాల ప్రారంభమైనందున విద్యార్థులకు శుద్ధ జలం అదే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# విద్యద్వారానే సమాజంలో అన్ని సమస్యలకు పరిష్కారం!




## నైతిక విలువలతో జీవితంలో ఉన్నతస్థానాలకు ఎదగండి

## ఉన్నత లక్ష్యాలతో దేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కండి

## కృష్ణా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్

ప్రజాభూమి ప్రతినిధి,మచిలీపట్నం

సమాజంలో అన్ని సమస్యలకు విద్య పరిష్కారం చూపుతుంది, ప్రపంచాన్ని మార్చగల సామర్థ్యం, సత్తా మీకు ఉన్నాయి, ఇక్కడి నుండే విద్యార్థులు కొత్త జీవితాన్ని ప్రారంభించాలని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. కృష్ణా విశ్వవిద్యాలయ స్నాతకోత్సవంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ... కేవలం గ్రాడ్యుయేషన్ తో నేర్చుకోవడం ఆగిపోకూడదు, అది జీవితాంతం కొనసాగాలి. మీరు ఉపగ్రహాలను నిర్మించాలని, సాఫ్ట్‌వేర్‌ను అభివృద్ధి చేయాలని, హరిత భవనాలను రూపొందించాలని, స్టార్టప్‌ను ప్రారంభించాలని, గ్రామీణ భారతదేశాన్ని శక్తివంతం చేయాలని కలలు కని ఉండొచ్చు. ఈ డిజిటల్ యుగంలో జ్ఞానానికి మించిన సంపద లేదు. మీరు మీ కెరీర్‌లలో ఎదుగుతున్నప్పుడు విలువలను ఎప్పుడూ కోల్పోకండి. వాతావరణ మార్పు, ఆరోగ్య సంరక్షణ, సాంకేతి నిపుణులుగా మాత్రమే కాకుండా దేశాభివృద్ధిలో పట్టుగొమ్మలుగా నిలవాలని నేను కోరుతున్నాను. ఆంధ్రప్రదేశ్ గవర్నర్, విశ్వవిద్యాలయ ఛాన్సలర్ ఎస్. అబ్దుల్ నజీర్ గారి గొప్పతనాన్ని ఈ సందర్భంగా మీకు తెలియజేయాలని భావిస్తున్నాను. న్యాయం, రాజ్యాంగ విలువలు, సమానత్వం, విద్య పట్ల ఆయనకున్న లోతైన నిబద్ధత మన రాష్ట్రాన్ని ఉన్నత శిఖరాలవైపు నడిపిస్తోంది. క్రమశిక్షణ, సంకల్పం ఈ ఆడిటోరియంలోని ప్రతి యువకుడికి ఒక రోల్ మోడల్‌గా నిలుస్తుంది. ఇండియా ఇంటర్నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ లీగల్ (%××ఖూజు=%) స్థాపన వెనుక ఆయన మార్గనిర్దేశక శక్తిగా ఉన్నారు. ధైర్యం, వ్యక్తిత్వంతో అత్యున్నత స్థాయికి ఎదగగలరని చెప్పడానికి ఆయన జీవితం ఉదాహరణ.

వైఫల్యాలకు భయ పడొద్దు

యువ గ్రాడ్యుయేట్లు పెద్ద కలలు కనాలని, కష్టపడి పనిచేయాలని, వైఫల్యానికి ఎప్పుడూ భయపడవద్దని కోరుతన్నాను. విజయం ఒక గమ్యస్థానం కాదు, అది స్థిరమైన వృద్ధి, లక్ష్యంతో కూడిన ప్రయాణం. కేవలం కెరీర్‌ను మాత్రమే కాకుండా – ఇతరులకు స్ఫూర్తినిచ్చే జీవితాన్ని నిర్మించుకోండి. మీ మూలాల గురించి గర్వపడండి. లక్ష్యంతో ముందుకు సాగండి. మీ భవిష్యత్తును మాత్రమే కాకుండా దేశభవిష్యత్తును రూపొందించే మార్గదర్శకులు నిలవండి. సమాజానికి మార్గం చూపే దివిటీలా మారి సరికొత్త ప్రయాణాన్ని ప్రారంభించండి.

పట్టభద్రుల జీవితాల్లో కొత్త అధ్యాయం

ఈ రోజు పట్టభద్రుల జీవితాల్లో కొత్త అధ్యాయం ప్రారంభం కాబోతోంది. ఇప్పుడు డిగ్రీలు అందుకుంటున్న గ్రాడ్యుయేట్లందరికీ హృదయపూర్వక అభినందనలు. ఇది మీకు మాత్రమే కాదు, మీ తల్లిదండ్రులు, అధ్యాపకులు, ఈ ప్రయాణంలో మీకు మద్దతు ఇచ్చిన ప్రతి ఒక్కరికీ ఈ వేడుక తీపిగుర్తు. మీ కృషి, పట్టుదల, నిబద్ధతకు ఇదొక కొలమానం లాంటిది. ఇది మీ జీవితంలో కొత్త అధ్యాయానికి నాంది, ఇక రాబోయేది బాధ్యత, అవకాశాలతో నిండిన అధ్యాయం. మీ తల్లిదండ్రులు, కుటుంబం, రాష్ట్రం, దేశానికి మీ కృతజ్ఞతను చూపించాల్సిన ఉంది. మీ డిగ్రీ కేవలం ఒక సర్టిఫికేట్ మాత్రమే కాదు – అది ఒక బాధ్యత. మీ జ్ఞానాన్ని సమాజ హితం కోసం ఉపయోగించడం, అన్యాయాన్ని ప్రశ్నించడం, నవీన ఆవిష్కరణలు చేయడం, విలువలకు కట్టుబడి ధైర్యంతో ముందుకు సాగడం మీ బాధ్యత. మీరంతా సమాజానికి దిక్సూచిగా నిలచే అధ్యాపకులుగా, పరిశోధకులుగా, పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి. డాక్టర్ ఎ.పి.జె. అబ్దుల్ కలాం స్ఫూర్తితో మీ కలలను సాకారం చేసుకుంటూ భారతదేశ సమగ్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని, ఈ దేశాన్ని ముందుకు నడిపించే మార్గనిర్దేశకులుగా తయారు కావాలని కోరుకుంటున్నాను.

అధునాతన సాంకేతికలపై దృష్టిపెట్టండి

ఈరోజు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ తో సమాజంలోని అన్నిరంగాల్లో వేగవంతమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. వాతావరణ మార్పులను పసిగట్టడం, ఆరోగ్య సంరక్షణతోపాటు బయోటెక్నాలజీలో సరికొత్త ఆవిష్కరణల ద్వారా మానవ ఆయుర్దాయం పెంచే పరిశోధనలు జరుగుతున్నాయి. సాంప్రదాయ విలువలను గౌరవిస్తూ సృజనాత్మకతతో నైతిక నాయకత్వాన్ని పెంపొందించుకోవాలి. మీరు జీవిత లక్ష్యాన్ని ఎంచుకునేటప్పుడు కీ ప్లేయర్‌గా ఉండటం నేర్చుకోండి. మీరు ఎప్పుడూ యంత్రంలో ఒకభాగంలా కాకుండా వ్యవస్థలో ఒక ముఖ్యమైన లివర్‌గా ఉండాలి. ప్రపంచానికి కార్మికులు మాత్రమే కాదు, సృష్టికర్తలు కూడా అవసరం. ఉత్తమ ఆవిష్కరణలు మీ అభిరుచుల నుంచే పుడతాయి. జీవితంలో స్థిరపడేందుకు మీ అభిరుచికి తగ్గట్లుగా ఏ మార్గాన్నయినా ఎంచుకోండి, లక్ష్యాన్ని చేరుకునేందుకు బాధ్యతతో ధైర్యంగా ముందుకు సాగండి.

# ఐఐఐటి లో సీట్లు సాధించిన భూపతిపాలెం గురుకుల పాఠశాల ముగ్గురు విద్యార్థులు

## ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక రావులమ్మ నగర్ లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో భూపతి పాలెం గురుకుల పాఠశాలలో చదువుకునే విద్యార్థులు జగ్గంపేట మండలంమల్లిసాల గ్రామానికి చెందిన పి తేజశ్రీ నాగుకి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్ , గోకవరం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన ఎం బాల రాజేష్ కి ఒంగోలు ట్రిబుల్ ఐటీ క్యాంపస్, గోకవరం మండలం మల్లవరం గ్రామానికి చెందిన పి మనోహర్ శ్రీకాకుళం ట్రిబుల్ ఐటీ క్యాంపస్ సీట్లు సాధించారు. వారందరినీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. అదేవిధంగా భూపతిపాలెం స్కూల్ నుండి ఐదుగురు విద్యార్థులకు ప్రతిభా అవార్డు గెలుచుకోవడం జరిగిందని వీరందరికీ 20 వేల రూపాయలు చొప్పున లక్ష రూపాయలు ప్రభుత్వం అందించడం జరిగిందని తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూలుకు కావలసిన అన్ని సౌకర్యాలు సమకూరుస్తూ ఈ విద్యా సంవత్సరంలో అనేకసార్లు భూపతిపాలెం స్కూల్ కి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు, వసతి వారి యొక్క చదువులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం జరిగిందని నూటికి నూరు శాతం ఉత్తీర్ణతతో మంచి ఫలితాలను సాధించడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు, మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం, భూపతిపాలెం స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) రేఖ బుల్లి రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతి

**2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు**

**దేశానికి దిక్సూచిగా అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్**

**కర్టెన్ రైజర్ కార్యక్రమంలో క్వాంటం టెక్నాలజీ నిపుణుల అభిప్రాయం**

**జూన్ 30 తేదీన అమరావతి క్వాంటం వ్యాలీ, క్వాంటం టెక్నాలజీలపై వర్క్ షాప్**

**నేషనల్ వర్క్ షాప్ లో అమరావతి క్వాంటం వ్యాలీ ప్రాధాన్యాలను అవిష్కరించనున్న ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ



గ్లోబల్ క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా అమరావతిని మార్చేందుకు ఉన్న అవకాశాలపై అమరావతి క్వాంటం వ్యాలీ, క్వాంటం టెక్నాలజీలపై నేషనల్ వర్క్ షాప్ ను ప్రభుత్వం నిర్వహించనుంది. దీనికి సన్నాహకంగా విజయవాడలో కర్టెన్ రైజర్ కార్యక్రమాన్ని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, కమ్యూనికేషన్స్ శాఖ నిర్వహించింది. జూన్ 30 తేదీ విజయవాడలో నిర్వహించనున్న జాతీయ స్థాయి వర్క్ షాప్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరు కానున్నారు. 2026 జనవరి నాటికి అమరావతిలో క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిన దృష్ట్యా క్వాంటం కంప్యూటింగ్, క్వాంటం టెక్నాలజీలపై భాగస్వాములను ఒక్క చోటకు చేర్చేలా ఈ నేషనల్ వర్క్ షాప్ నిర్వహించనున్నారు. ఒక్క రోజు నిర్వహించే వర్క్ షాప్ లో క్వాంటం హార్డ్ వేర్ సహా కీలకమైన అంశాలపై నిపుణులతో రౌండ్ టేబుల్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ వర్క్ షాప్ లో ఐబీఎం, టీసీఎస్, అమెరికన్ కాన్సులేట్ ప్రతినిధులు, నీతి ఆయోగ్ సహా వివిధ ఐఐటీల నుంచి ప్రొఫెసర్లు, నిపుణులు, గ్లోబల్ లీడర్లు ప్లీనరీ సెషన్లకు హాజరు కానున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు క్వాంటం వ్యాలీ ఏర్పాటులో రాష్ట్ర ప్రాధాన్యతలను వివరించనున్నారు. దీనిపై అమరావతి డిక్లరేషన్ను అధికారికంగా విడుదల చేయనున్నారు. అలాగే క్వాంటం స్టార్టప్, క్వాంటం డిక్లరేషన్ బుక్ ను కూడా సీఎం ఆవిష్కరించనున్నారు. ఈ అంశంపై విజయవాడలో నిర్వహించిన కర్టెన్ రైజర్ కార్యక్రమంలో ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్, ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న, టీసీఎస్ సలహాదారు, జాతీయ క్వాంటం మిషన్ సభ్యులు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్, ఐబీఎం సంస్థ డైరెక్టర్ డాక్టర్ అమిత్ సింఘీ, ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు హాజరయ్యారు. క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా ఆంధ్రప్రదేశ్ వేగంగా ముందడుగు వేస్తోందని నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

**2026 జనవరికి అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్**

రాష్ట్ర ప్రభుత్వంతో కుదుర్చుకున్న ఒప్పందం మేరకు రాజధాని అమరావతిలో ప్రఖ్యాత ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ వంటి సంస్థలు క్వాంటం వ్యాలీ టెక్ పార్కును ఏర్పాటు చేయనున్నాయి. ఇందులో భాగంగా ఐబీఎం సంస్థ దేశంలోనే అతిపెద్ద క్వాంటం కంప్యూటరును అమరావతిలో ఏర్పాటు చేయనుంది. రెండు 156 క్యూబిట్ క్వాంటం సిస్టంలను ఐబీఎం ఇన్ స్టాల్ చేయనుంది. ఇక దీనికి అవసరమైన మౌలిక సదుపాయాలను ఎల్ అండ్ టీ సంస్థ ఏర్పాటు చేయనుంది. ఇక మరో సంస్థ టీసీఎస్ క్వాంటం కంప్యూటింగ్ సేవలతో పాటు హైబ్రీడ్ కంప్యూటింగ్ సొల్యూషన్సును అందించనుంది. వైద్యారోగ్యం, ఆర్ధిక, ఉత్పత్తి రంగం సహా వేర్వేరు రంగాల్లో సేవలు అందించేలా ఈ క్వాంటం వ్యాలీ సిద్ధం కానుంది. 2026 జనవరి నాటికి అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి సేవలందిస్తుందని ఐటీ శాఖ కార్యదర్శి కాటమనేని భాస్కర్ స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ "అమరావతిలో 2026 జనవరి నాటికి భారత దేశ మొదటి క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ ప్రారంభం అవుతుంది. ఏపీతో పాటు ప్రపంచ వ్యాప్తంగా విద్య, వైద్యారోగ్యం, ఫార్మా, అగ్రిటెక్, మెడ్ టెక్ సంస్థలు ఈ క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ సేవలు వినియోగించుకోవచ్చు. భవిష్యత్తులో లక్షల మంది అమరావతి క్వాంటం వ్యాలీ టెక్ పార్క్ నుంచి పనిచేసేందుకు ఆస్కారం ఉంది. స్టార్టప్ లతో పాటు విస్తృతంగా ఉద్యోగ అవకాశాలు కూడా క్వాంటం వ్యాలీ పార్క్ ద్వారా వస్తాయి. ఏపీలో యువతకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా నైపుణ్యాలు కూడా కల్పిస్తాం. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ద్వారా ఉద్యోగాలు పోతాయన్నది అపోహ మాత్రమే. నేషనల్ క్వాంటం మిషన్ లక్ష్యాలకు అనుగుణంగానే అమరావతి క్వాంటం వ్యాలీ సెంటర్ పనిచేస్తుంది. క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ ఉద్పాదక పెంచుతుంది. తద్వారా సంపద, సమృద్ధి సాధించే అవకాశం ఉంటుంది" అని కాటంనేని అన్నారు.

**క్వాంటం రివల్యూషన్ అందిపుచ్చుకునే మొదటి రాష్ట్రం ఏపీ**

క్వాంటం టెక్నాలజీని వేగంగా అందిపుచ్చుకునే తొలిరాష్ట్రంగా ఏపీ అవతరిస్తుందని ముఖ్యమంత్రి కార్యదర్శి పీఎస్ ప్రద్యుమ్న అన్నారు. సమీప భవిష్యత్తులో ఊహించనంత వేగంగా క్వాంటం టెక్నాలజీ జనజీవితంలోకి వచ్చేస్తుందని స్పష్టం చేశారు. దీనిపై ఆయన మాట్లాడుతూ "క్వాంటం కంప్యూటింగ్ అనేది చాలా వేగంతో, ఖచ్చితత్వంతో కూడిన ఫలితాలను అందిస్తుంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా చాలా సంస్థలు అత్యంత భద్రమైన క్వాంటం క్రిప్టోగ్రఫీకి మారుతున్నాయి. బ్యాంకులు, ఆర్ధిక సంస్థలు, రక్షణ రంగం, వైద్యారోగ్యం, విద్య ఇలా వేర్వేరు రంగాల్లో విస్తృతంగా క్వాంటం వినియోగంలోకి వచ్చేస్తోంది. నెలలు, ఏళ్లు పాటు పట్టే పరిశోధనా సమయం క్వాంటం టెక్నాలజీతో నిముషాలు, గంటల్లోకి వచ్చేస్తుంది. పరిశోధన, ఉత్పత్తుల రూపకల్పన చేసే విధంగా క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీ అందుబాటులోకి వస్తుంది. రాష్ట్రంలోని యువత ఐటీ రంగంలో నిష్ణాతులు కాబట్టి ఈ రివల్యూషన్ ను అందిపుచ్చుకుని లీడ్ చేయగల సత్తా ఏపీకి ఉంది. ఇప్పుడే ఈ అవకాశాన్ని వినియోగించుకుంటే ఏపీ కీలకమైన స్థానానికి చేరుతుంది. క్వాంటం టెక్నాలజీ, క్వాంటం వ్యాలీ ఏర్పాటుపై దేశం అంతా ఇప్పుడు ఏపీ వైపు, అమరావతి వైపు చూస్తోందని" అని ప్రద్యుమ్న వివరించారు.

**దేశానికి దిక్సూచిగా అమరావతి క్వాంటం వ్యాలీ పార్క్**

విద్యా, వైద్యం, రక్షణ రంగాలు, ఫార్మా, ఉత్పాదక రంగాలకు క్వాంటం టెక్నాలజీ ఊహించలేనంత ప్రయోజనకారి అవుతుందని ఈ కర్టెన్ రైజర్ కార్యక్రమానికి హాజరైన క్వాంటం టెక్ నిపుణులు అభిప్రాయం వ్యక్తం చేశారు. దేశవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో క్వాంటం కంప్యూటింగ్ పై పరిశోధనలు సాగుతున్నాయని టీసీఎస్ సలహాదారు, నేషనల్ క్వాంటం మిషన్ సభ్యుడు ప్రొఫెసర్ అనిల్ ప్రభాకర్ అన్నారు. ఔషధాల పరిశోధన, ఈవీ బ్యాటరీలు, బిన్ ప్యాకింగ్, కార్గో డెలివరీ, రూట్ ఆప్టిమైజేషన్, ఇమేజ్ క్లాసిఫికేషన్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ వినియోగం చేయొచ్చని తెలిపారు. అలాగే స్టాక్ మార్కెట్, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తృత సేవలు అందిస్తోందని వివరించారు. నేషనల్ క్వాంటం మిషన్ లో భాగంగా అమరావతి క్వాంటం వ్యాలీ ఏర్పాటు అవుతోందని అన్నారు. అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీ పార్క్ దేశానికి ఓ దిక్సూచిగా మారుతుందని స్పష్టం చేశారు. మరోవైపు ప్రపంచ వ్యాప్తంగా క్వాంటం కంప్యూటింగ్ వినియోగంతోపాటు ఆ రంగంలో పెట్టుబడులు విస్తృతంగా పెరుగుతున్నాయని ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ తెలిపారు. ప్రస్తుత తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజదాని అమరావతిలో క్వాంటం వ్యాలీ పార్క్ ఏర్పాటు ఓ కీలక పరిణామం అన్నారు. 2029 నాటికి స్టార్లింగ్ అనే ఓ భారీ స్థాయి క్వాంటం కంప్యూటింగ్ సిస్టం ఐబీఎం రూపొందిస్తోందని తెలిపారు. దేశంలోనే అతిపెద్దదైన క్వాంటం కంప్యూటరును అమరావతిలో ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. అలాగే లాజిస్టిక్స్, సప్లై చైన్, మాన్యుఫాక్చరింగ్, హెల్త్ కేర్, రోబోటిక్స్ లాంటి అంశాల్లో క్వాంటం కంప్యూటింగ్ ప్రధాన పాత్ర పోషించనుందని ఎల్టీఐ మైండ్ ట్రీ లీడ్ విజయరావు తెలిపారు. రిస్క్ ఎనాలిసిస్, క్లైమేట్ చేంజ్, క్రిప్టోగ్రఫీ ఆప్టిమైజేషన్ లాంటి అంశాలకు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీ విస్తరిస్తోందన్నారు. అమరావతిలో ఏర్పాటు చేయనున్న క్వాంటం వ్యాలీ సెంటర్లో ఐబీఎం, టీసీఎస్ సంస్థలతో కలిసి ఎల్ టీఐ మైండ్ ట్రీ కూడా భాగస్వామ్యం వహిస్తోందని తెలిపారు.

# పీ4లో మార్గదర్శుల సంఖ్య పెంచాలి

**ఎన్ఆర్ఐల భాగస్వామ్యం పెంచేందుకు విదేశాల్లో పీ4 సలహాదారుల నియామకం**

**ఎంపికైన బంగారు కుటుంబాల స్థితిగతులపై ఎప్పటికప్పుడు సర్వే**

**మంచి ఫలితాలు చూపిన మార్గదర్శులకు గుర్తింపు, గౌరవం**

**పీ4పై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు**

ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి



జీరో పావర్టీ లక్ష్యంగా ప్రభుత్వం తీసుకువచ్చిన పీ4 విధానంపై అమలుపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష చేశారు. మార్గదర్శుల గుర్తింపు, బంగారు కుటుంబాల ఎంపిక అంశాలపై సిఎం సమీక్షించారు. పీ4 విధానంలో మేలు చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 19,15,771 బంగారు కుటుంబాలను గుర్తించగా వారిలో ఇప్పటి వరకు 87,395 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని అధికారులు వివరించారు. సమాజంలో చాలామంది ఏదో ఒక రూపంలో పేదలకు సాయం చేసేందుకు ఆసక్తిగా ఉన్నారని, అలాంటి వారికి పీ4ను వేదికగా మార్చాలని సిఎం అన్నారు. మార్గదర్శకులుగా ఉండేవారిని సంప్రదించేందుకు...బంగారు కుటుంబాలను వారితో అనుసంధానం చేసేందుకు మరింత ఎక్కువ దృష్టిపెట్టాలని సిఎం సూచించారు. ఈ కార్యక్రమాన్ని నిత్యం మోనిటరింగ్ చేసేందుకు కాల్ సెంటర్‌ను ప్రభుత్వం సిద్ధం చేసింది. మార్గదర్శకులుగా ఉండాలనుకునే వారికి అసవరమైన సమాచారాన్ని, గైడెన్స్ ఇచ్చేలా వ్యవస్థలను ఏర్పాటు చేయాలని సిఎం సూచించారు. మార్గదర్శులతో బంగారు కుటుంబాలను అనుసంధానించిన తరవాత.... అంతకుముందు వారి పరిస్థితి, బంగారు కుటుంబంగా ఎంపికైన తరువాత వారి జీవన ప్రమాణాలను తెలుసుకునేందుకు సర్వేలను కూడా నిర్వహించాలని సిఎం సూచించారు. కార్యక్రమం అమలుపై విధిగా ఆడిటింగ్ నిర్వహించడం, మూడు నెలలకు ఒకసారి సమీక్షించడం, %ూ%4 ప్రభావాన్ని నివేదకల ద్వారా ఎప్పటికప్పుడు మార్గదర్శకులకు కూడా అందించాలన్నారు.పారిశ్రామిక వేత్తలు, ఎన్ఐఆర్‌లు, సెలబ్రిటీలు, ఉన్నత వర్గాలవారితో ప్రత్యేక కార్యక్రమాలు పీ4 కాన్సెప్ట్‌ను వివరించి...వారిని మార్గదర్శులుగా ఉండేందుకు ఆహ్వానించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్గదర్శుల భాగస్వామ్యం పెంచేందుకు టాప్ 100 కంపెనీలకు చెందిన సీఈఓలు, సివోవోలు, సీఎఫ్ఓ, ఎండిలు, చైర్మన్‌లతో నేరుగా తానే మాట్లాడి పిలుపునిస్తానని సిఎం అన్నారు. దీంతో పాటు దేశవిదేశాల్లో ఉన్న తెలుగువారితో వర్చువల్ విధానంలో సమావేశమై కార్యక్రమ ప్రాధాన్యత, ప్రభుత్వ లక్ష్యాన్ని వివరించి మార్గదర్శులుగా ముందుకొచ్చేందుకు వారిని ఆహ్వానిస్తానని అన్నారు. ఎన్ఆర్ఐలను పీ4 అడ్వైజర్లుగా పెట్టి....ఎన్ఆర్ఐలను మార్గదర్శకులుగా చేర్చేందుకు ప్రోత్సహించాలనే ఆలోచనతో ఉన్నట్లు సిఎం తెలిపారు. ఈ జీరో పావర్టీ, పీ4 కాన్సెప్ట్‌ను ప్రమోట్ చేసేందుకు రూపొందించిన పలు లోగోలను సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. త్వరలో ఒక లోగోను ఎంపిక చేయనున్నారు. అదే విధంగా పీ4 ను ప్రారంభించిన మార్చి 30వ తేదీని పి4 వార్షికోత్సవంగా నిర్వహించి సాధించిన విజయాలను చాటి చెప్పాలన్నారు. అమరావతి క్యాంప్ కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షకు మంత్రి పయ్యావుల కేశవ, ఆర్థిక, ప్రణాళిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

## బయన్నపల్లిలో ఐదు లక్షల వ్యయంతో డ్రైనేజీకి భూమి పూజ.

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని బయన్నపల్లి గ్రామంలో ఐదు లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న మురుగునీటి కాలువ నిర్మాణానికి నియోజకవర్గ టిడిపి నేత నాగరాజు, కంచి సముద్రం సర్పంచ్ గంగలక్ష్మమ్మ, టిడిపి నేతలు చంద్రశేఖర్ గౌడ్ భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బయన్నపల్లి గ్రామంలో డ్రైనేజీ నిర్మాణ ఆవశ్యకతను అధికారులకు వివరించడం జరిగిందన్నారు. ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏ వీరయ్య సహకారంతో డ్రైనేజీ నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు జిల్లా పరిషత్ నిధులు మంజూరు అయ్యాయన్నారు. ఆ నిధులతో బయన్నపల్లిలో బుధవారం డ్రైనేజీ నిర్మాణానికి భూమి పూజ చేశారు. పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. డ్రైనేజీ నిర్మాణపు పనులను నాణ్యతగా చేయాలని గుత్తిగదారు నాగభూషణ రెడ్డికి వారు సూచించారు.

## యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు సాధ్యం: ఏవో శ్రీలత

ప్రజాభూమి, లేపాక్షి



వ్యవసాయాధికారుల సూచనలతో యాజమాన్య పద్ధతులను పాటిస్తే ఏ పంటలోనైనా అధిక దిగుబడులను సాధించవచ్చునని మండల వ్యవసాయ అధికారి శ్రీలత పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని చోళ సముద్రం,బిసల మానేపల్లి గ్రామ పొలాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మొక్కజొన్న పంట సాగులో తీసుకోవాల్సిన మెలకువలను ఏవో రైతులకు ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ భూసార పరీక్షల ఉపయోగాన్ని వివరించారు. భూసార పరీక్షలను ఏ విధంగా చేయాలో తెలిపారు. వేరుశెనగ పంటకు సంబంధించిన విత్తన శుద్ధిని వివరించారు. అంతర పంటల యాజమాన్యం పై రైతులకు అవగాహన కల్పించారు. పంటల్లో సస్యరక్షణ చర్యలు, ఎరువుల వినియోగం, పంటల యాజమాన్య పద్ధతులను వివరించారు. డ్రోన్ స్ప్రేయర్ వల్ల ఉపయోగాలను రైతులకు తెలియజేశారు. అదేవిధంగా వ్యవసాయ శాఖలో అమలవుతున్న సంక్షేమ పథకాలను రైతులకు వివరించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ డైరెక్టర్ మాలక్క, ఏ ఈవో అమరేష్, రైతులు పాల్గొన్నారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలోపొలం పిలుస్తోంది కార్యక్రమం

ప్రజాభూమి, పుట్లూరు.



పుట్లూరు మండల కేంద్రంలోని పుట్లూరు, కోమటికుంట్ల గ్రామాలలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి కాత్యాయని మాట్లాడుతూప్రతి రైతుసేవ కేంద్రం నందు మట్టి నమూనాలు సేకరించటం జరుగుతున్నది.వాటి ఆధారంగా ఎరువులు ఎలా వాడుకోవాలి అనే విషయం తెలియ చేయడం జరుగుతుందన్నారు.కౌలు కు పొలం సాగుచేస్తున్న ప్రతి రైతు సిసిఆర్సికార్డు తీసుకోవాలనీకౌలు రైతులకు కూడా అన్న దాత సుఖీభవ, పావలా వడ్డీ, గిట్టుబాటు ధర, ఇన్ పుట్ సబ్సిడీ, పంట బీమా వంటి అన్ని పథకాలు కౌలు కార్డు ద్వారా అందుతాయి అని తెలియచేయటం జరిగినది. ఈ కౌలు రైతులు సిసిఆర్సి కార్డు కోసం వీఆర్వో లనుసంప్రదించాలి అని తెలియచేయట మైనది.మరియు ఖరీఫ్ సీజన్నందు పంటల సాగుపై అవగాహన కల్పించడం జరిగినది.ఉద్యాన శాఖ వారు ఈ సందర్భంగా మాట్లాడుతూ 2025-26 సవత్సరానికి సంబంధించి బిందు సేద్యం పరికరాలు రాయితీ పై ఇస్తున్నట్లు తెలిపారు. కావలసిన రైతులు ఆర్ ఎస్ కె లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో ఎం ఏ ఓ, హెచ్ ఈ ఓ (ఉద్యాన వన విస్తరణ అధికారి) రామాంజినేయులు ఆర్ ఎస్ కె సిబ్బంది మురళి, మనోరమ మరియు రైతులు పాల్గొన్నారు.

## సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ కల్పించండి

### సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జితో నిరసన


ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



సచివాలయ ఉద్యోగులకు సర్వీస్ రూల్స్ కల్పించాలని, ఉద్యోగుల సమస్యలపై తక్షణమే కమిటీ వేయాలని కోరుతూ సచివాలయ ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వెల్ఫేర్ సంఘం జిల్లా అధ్యక్షులు శ్రీధర్, ఉపాధ్యక్షులు విజయ్ కుమార్, ఇంజనీర్ విభాగం అసిస్టెంట్ నాయకులు రాజకుమార్, డిజిటల్ అసిస్టెంట్ నాయకులు తుకారాం మాట్లాడుతూ, సచివాలయ ఉద్యోగులందరికీ పదోన్నతి కల్పించాలని, 9 నెలల పెండింగ్ అరియర్స్ తక్షణమే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. పదోన్నతులు ఇచ్చిన తర్వాతనే బదిలీ ప్రక్రియ చేపట్టాలని వారు తెలిపారు. సచివాలయ శాఖకు చట్టబద్ధత కల్పించాలని, పెండింగ్ నేషనల్ ఇంక్రిమెంట్లు వెంటనే ఇవ్వాలని, రేషనలైజేషన్ కి ముందే ఉద్యోగాలకు క్లారిటీ ఇవ్వాలని,జాబ్ చాట్ వెంటనే ప్రకటించాలని తెలిపారు. అనంతరం ఎంపీడీవో సాయి మనోహర్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సచివాలయ ఉద్యోగులుగా తాము నల్ల బ్యాడ్జితో ర్యాలీ నిర్వహించి మానవహారంలో మా సమస్యలను తెలపడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సచివాలయ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుద్ధ కార్మికుల సొంత భవన నిర్మాణానికి యూటీఎఫ్ చేయూత

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని పారిశుద్ధ్య కార్మికుల సొంత భవన నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ యుటిఎఫ్ ధర్మవరం జోన్ ఆధ్వర్యంలో పట్టణంలోని యుటిఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికుల నాయకులకు యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి శెట్టిపి జయ చంద్రారెడ్డి, జన విజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆదిశేషు, సిఐటియు నాయకులు జెవి. రమణ,యుటిఎఫ్ జిల్లా నాయకులు రామకృష్ణ నాయక్ ధర్మవరం జోన్ యుటిఎఫ్ నాయకులతో కలిసి 10,000 (పది వేల రూపాయలు) పారిశుద్ధ కార్మికుల నాయకులు బాబు, ముకుంద, ఓబులేసు, పుల్లన్న ,చెన్నకేశవులు, వెంకటరాముడు, రమేష్, శ్రీనివాసులు, తదితరులకు యూటీఎఫ్ నాయకులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక యుటిఎఫ్ నాయకులు ఆంజనేయులు, లక్ష్మయ్య రామాంజనేయులు, పాల్గొన్నారు.

## మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన రేగాటిపల్లి సురేష్ రెడ్డి

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డిని శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి పంచాయితీ రాజ్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేగాటిపల్లి సురేష్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా వారు ధర్మవరం నియోజకవర్గంలోని పలు సమస్యలపై అధినేతకు విన్నవించారు. వచ్చే ఎన్నికల్లో వైఎస్ఆర్సిపి బలోపేతానికి కృషి చేయాలని తనకు జగన్ మోహన్ రెడ్డి తెలపడం జరిగిందని తెలిపారు.

## సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యే

### ఒక దళితున్ని బలి తీసుకొని మళ్లీ బుకాయిస్తున్నాడు

### జగన్ పై చట్ట ప్రకారం చర్యలు తప్పవన్న దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము




పల్నాడు జిల్లాలో జరిగిన సింగయ్య మరణం ముమ్మాటికి జగన్ చేసిన హత్యేనని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. సింగయ్య మృతి విషయంలో వైసీపీ నాయకులు చేస్తున్న వ్యాఖ్యల మీద ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉనికి కోసం బల ప్రదర్శనలు చేస్తూ రాష్ట్రంలో సొంత పార్టీ కార్యకర్తలను కూడా జగన్ బలి తీసుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం అనుమతులు లేవని ముందే చెప్పినప్పటికీ వినకుండా ఏదో ఒక అలజడి సృష్టించాలన్న ఉద్దేశంతోనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పల్నాడు జిల్లాలో జగన్ కు కేవలం మూడు వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారని, కానీ ఆయన ఇతర ప్రాంతాల నుంచి కార్యకర్తలను తీసుకొచ్చి ఒక బల ప్రదర్శనకు దిగారన్నారు. అనుమతులు లేకుండా వేలమందితో ర్యాలీ చేశారని, దాని ఫలితంగానే జగన్ వాహనం కింద సింగయ్య పడ్డారన్నారు. తాను చేసిన తప్పు ఒప్పుకోకుండా ప్రభుత్వంతో పాటు పోలీసుల మీద బురద జల్లుతున్నారన్నారు. 679 మంది పోలీసులను జగన్ పర్యటనలో బందోబస్తుకు పెట్టారన్నారు. బెట్టింగులు కట్టి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి విగ్రహావిష్కరణకు జగన్ వెళ్లారంటే జగన్ ను ఏమనాలో తెలియడం లేదన్నారు. ఆయనకు ఎక్కడ శవం కనిపిస్తే అక్కడ వాలిపోతారని దాన్ని రాజకీయం చేసేందుకు ఎన్నో కుట్రలు పన్నుతారని దగ్గుపాటి విమర్శలు చేశారు. జగన్ హయాంలో దళితులు చనిపోతే కనీసం పట్టించుకోలేదని ఇప్పుడు సింగయ్య లాంటి దళిత సోదరుడు మరణిస్తే దానికి నైతిక బాధ్యత వహించకుండా బుకాయిస్తున్నాడన్నారు. గతంలో పవన్ కళ్యాణ్, నారా లోకేష్ పర్యటనలను ఏ విధంగా అడ్డుకున్నారో ప్రజలంతా చూశారన్నారు. సింగయ్య మృతిని జాతీయ ఎస్సీ కమిషన్ సీరియస్‌గా తీసుకోవాలని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

## వైద్య శిబిరం సద్వినియోగం చేసుకోండి

### స్పందన హాస్పిటల్ అధినేత డాక్టర్ బషీర్. డాక్టర్. వై సోనియా

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి





పట్టణంలోని పుట్టపర్తి రోడ్, సాయి నగర్,బాబా దేవాలయం వద్ద గల స్పందన హాస్పిటల్ లో ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం పది గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు ఉచిత సంతాన సాఫల్య,గర్భకోశ వ్యాధుల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్ బషీర్, డాక్టర్ వై. సోనియా తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంతానం కలుగని దంపతులను పరీక్షించడం, అవసరమైన వారికి స్కానింగ్ నిర్వహించి, సలహాలు చికిత్స సూచించడం జరుగుతుందన్నారు.అంతేకాకుండా గర్భకోశ వ్యాధులు కలవారికి కూడా ఉచితంగా పరీక్షించడం జరుగుతుందని తెలిపారు.కావున ఈ అవకాశాన్ని దంపతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఉచిత ఊపిరితిత్తుల, చాతి జబ్బుల వైద్య శిబిరం పట్టణంలోని సాయిబాబా గుడి వద్ద గల స్పందన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ లో ఈనెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత ఊపిరితిత్తుల, ఛాతి జబ్బుల వైద్య శిబిరమును నిర్వహిస్తున్నట్లు స్పందన హాస్పిటల్ అధినేతలు డాక్టర్. బషీర్, డాక్టర్. సోనియా తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ, ప్రఖ్యాత వైద్య నిపుణులు డాక్టర్ పూర్ణచంద్ర ఈ శిబిరంలో రోగులకు చక్కటి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యమును కాపాడు కోవడంలో పాటించాల్సిన పద్ధతులను తెలియజెప్పడం జరుగుతుందన్నారు.ఉచిత వైద్య చికిత్సలతో పాటు మందులను కూడా ఉచితంగా అందజేయడం జరుగుతుందని వారు తెలిపారు. అంతే కాకుండా అన్ని అవసరమైన పరీక్షలకు 50 శాతం రాయితీ కూడా కల్పించబడుతుందని తెలిపారు. అలర్జీ,దగ్గు, ఆయాసము, ఆస్తమా,క్షయ, నిమోనియా, ఎలర్జిక్ బ్రాంకైటిస్ లకు చికిత్స, ఊపిరితిత్తులో నీరు, చీము, రక్తం చేరిన వారికి చికిత్స,అలర్జీ పరీక్షల ద్వారా కారణాన్ని గుర్తించడం, పల్మనరీ ఫంక్షన్ టెస్ట్ ద్వారా ఊపిరితిత్తుల జబ్బు తీవ్రతను గుర్తించడం,శ్వాస కష్టమైన రోగులకు వెంటిలేటర్,హైఫ్లో ఆక్సిజన్, నెబులైజర్, ఐసీయూ సౌకర్యం కూడా కలదని తెలిపారు.కావున ఇటువంటి ఉచిత వైద్య శిబిరములను పేద ప్రజలు సద్వినియోగం చేసుకొని చక్కటి ఆరోగ్యాన్ని పొందాలని వారు తెలిపారు.మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9441069900కు గాని 9441062200 కు గాని 9908708880 కు గాని, 85008588 88 కు సంప్రదించాలన్నారు.

## "ఎమర్జెన్సీ"లో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాలి: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము




ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం అనంతపురం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా టూరిజం శాఖ ఆధ్వర్యంలో అత్యవసర పరిస్థితి విధించి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వతంత్ర భారత చరిత్రలో ఒక చీకటి అధ్యాయం అంటూ సంవిధాన్ హత్య దివస్ - 2025 (లాంగ్ లైవ్ డెమొక్రసీ)ను నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొనిఎమర్జెన్సీపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్ ని జిల్లా కలెక్టర్ తిలకించారు (పరిశీలించారు.) అనంతరం భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన వందనం చేశారు, మోర్ పవర్ టు డెమోక్రసీ, లాంగ్ లైవ్ డెమోక్రసీ, వందేమాతరం, భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 1975 జూన్ 25న దేశంలో ఎమర్జెన్సీ విధించిన సమయంలో దేశం కోసం జైళ్లకు వెళ్లి కష్టపడిన వారిని గౌరవించాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎమర్జెన్సీ సమయంలో దేశం కోసం జిల్లా నుంచి చిత్త శుద్ధితో ఉద్యమాలు, పోరాటాలలో పాల్గొని, ఉద్యమలలో వారు అనుభవించిన కష్టలు వారి అనుభవాలను పెద్దలు కండ్లకు కట్టినట్టుగా ఒక సినిమా చూపిన విదంగా వివరించారని వీరికి సందర్భంగా ధన్యవాదాలు తెలియజేసారు. ప్రతి సంవత్సరం జూన్ 25న సంవిధాన్ హత్య దినం నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశాలు జారీచేసిందన్నారు. సంవిధాన్ హత్య దినం మనకు చరిత్ర ను గుర్తు చేయడమే కాదు భవిష్యత్ తరాలకు ఇది ఒక బోధనగా నిలుస్తుందని, మనం ప్రస్తుతం ప్రజా స్వామ్య వ్యవస్థను బలోపేతం చేయవలసిన బాధ్యత ను గుర్తు చేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, జిల్లా టూరిజం శాఖ అధికారి జయకుమార్ బాబు, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, డివిఈవో వెంకటరమణనాయక్, డిసిఓ అరుణకుమారి, ఆర్.అండ్.బి ఎస్ఈ రాజగోపాల్, జిల్లా వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరమ్మ, మైనర్ ఇరిగేషన్ ఎస్ఈ విశ్వనాథరెడ్డి, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్ ఆర్.ఆదోని, డిఎస్ఓ వెంకటేశ్వర్లు, కలెక్టరేట్ సెక్షన్ సూపరింటెండెంట్ లు వసంతలత, యుగేశ్వరి దేవి, రియాజుద్దీన్, ఏఓ అలెగ్జాండర్, ఆయా శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ తక్షణమే విడుదల చేయాలి

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్


ప్రజాభూమి, హిందూపురం టౌన్




రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించి బకాయి ఉన్న ఫీ రియంబర్స్ మెంట్, ఉపకార వేతనాలను వెంటనే విడుదల చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నరసింహమూర్తి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని సప్తగిరి కళాశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించి పెండింగ్ లో ఉన్న రూ.4200 కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకముందు విద్యార్థులకు, తల్లిదండ్రులకు , యువగళం పాదయాత్రలో ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను విడుదల చేస్తామని ప్రస్తుత విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చిన తర్వాత తూతూ మంత్రంగా కేవలం రూ.600 కోట్లు విడుదల చేసి చేతులు దులుపుకున్నారని విమర్శించారు. బడ్జెట్ సమావేశాల నాటికి ఈ రాష్ట్రంలో రూ.3900 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు ఉన్నాయని, ఆ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం రూ.2600 కోట్ల కేటాయించిందని, కేటాయింపు కేటాయింపుగా ఉండిపోయిందే తప్ప ఇంతవరకు ఒక్క విద్యార్థికి ఒక రూపాయి విడుదల చేయలేదని విస్మయం వ్యక్తం చేశారు. ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు విడుదల కాకపోవడంతో విద్యార్థులు విద్యాసంస్థల యాజమాన్యాల వద్ద నుండి మానసిక ఒత్తిడికి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.ఇప్పటికే విద్యా సంవత్సరం పూర్తి చేసుకుని ఫీజులు చెల్లించలేక కళాశాలల్లోనే సర్టిఫికెట్లు ఉంచి ఉన్నత విద్య చదవలేక, మరో పనికి వెళ్లలేక, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్ లో ఉన్న రూ.4200 కోట్ల ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్ షిప్ విడుదల చేసి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన హామీలు అమలుచేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు చంద్రశేఖర్, భరత్, తరుణ్, నందీష్, మహేష్, ప్రభాకర్, శివ, నందీష్, వంశీ, వినీత్, పాల్గొన్నారు.

## ఎన్.యస్.పి.ఆర్.కళాశాలలో సంవిధాన్ హత్యా దివస్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పట్టణంలోని ఎన్.యస్.పి.ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో బుధవారం ఎమర్జెన్సీ హత్యా దివస్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. ప్రగతి సంవిధాన్ గురించి ప్రసంగిస్తూ ఎమర్జెన్సీ నాడు జరిగిన సంఘటనలను గుర్తుచుకొని భవిష్యత్ లో అలా జరగకుండా ప్రాథమిక హక్కులు, రాజ్యాంగం గురించి తెలుసుకొని చైతన్యం పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వెంకటేశులు, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. శ్రీలక్ష్మి, సీనియర్ హిందీ అధ్యాపకులు డా. యశోదా దేవి, చరిత్ర అధ్యాపకులు డా. శ్రీధర్, రాజనీతి అధ్యాపకులు డా. రవి నాయక్ తదితర అధ్యాపకులు పాల్గొని రాజ్యాంగ ప్రాముఖ్యతను వివరించారు

## మద్యం తాగవద్దని చెప్పడంతో ఉరివేసుకొని భర్త మృతి

### వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



మద్యము తాగవద్దని చెప్పడంతో భర్త క్షణికమైన ఆవేశంతో ఇంట్లోనే ఉరి వేసుకొని మృతి చెందిన సంఘటన ధర్మవరంలో చోటుచేసుకుంది. ఈ సందర్భంగా వన్ టౌన్ సీఐ నాగేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ, పట్టణంలోని మార్కెట్ వీధిలో గల ఎం. రాజేంద్రప్రసాద్ (30) డ్రైవర్గ ఉంటూ కుటుంబాన్ని పోషించేవాడు.కానీ ఇటీవల కొన్ని నెలలుగా మద్యానికి బానిసై ప్రతిరోజు మద్యం తాగి ఇంటికి రావడం భార్యతో గొడవ పెట్టుకోవడం లాంటివి జరుగుతూ ఉండేదని తెలిపారు. పలుమార్లు భార్య తాగడం ఆపాలని ఎంతో బ్రతిమలాడినా కూడా అతనిలో మార్పు రాలేదని తెలిపారు. అంతేకాకుండా మద్యం తాగవద్దని అడిగితే నేను చనిపోతాను అని భర్త బెదిరించేవాడని తెలిపారు.దీంతో ఈ నెల 24వ తేదీ నా ఇంట్లో 200 రూపాయలు తీసుకొని మద్యం తాగడానికి వెళ్లిపోయాడని,ఈ విషయంలో భార్య ఎందుకు తాగావు అని ప్రశ్నించడంతో అతను ఆగ్రహాన్ని వ్యక్తం చేయడం జరిగిందని తెలిపారు.దీంతో రాత్రి తన ఇద్దరి పిల్లలతో కలిసి ఇంట్లో హాల్లో పడుకున్నాడని, ఈనెల 25వ తేదీ బుధవారం తెల్లవారుజామున మెలుకువ వచ్చిన భార్య చూడగా, భర్త కనిపించకపోవడంతో వంట రూముకు వెళ్లగా అక్కడ ఇనుప తీరుకు ఉన్న ఫ్యాన్ కు బెడ్ షీట్ తో ఉరివేసుకొని చనిపోవడం జరిగిందని తెలిపారు. అనంతరం వన్ టౌన్ పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. భార్య చంద్రకళ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోవడం జరిగిందని సీఐ తెలిపారు.

## నమ్మించి నట్టేట ముంచిన మొక్కజొన్న సీడ్స్ యాజమాన్యం పై సిపిఐ ఆగ్రహం

ప్రజాభూమి పోరుమామిళ్ల :




పోరుమామిళ్ల మండలంలో మొక్కజొన్న సీడ్స్ కంపెనీ యాజమాన్యం రైతుల నుండి పండిన పంట తీసుకెళ్లి డబ్బులు ఇవ్వమంటే, ఇవ్వకుండా ఎకరాకు కింటా పండినా 60 వేల రూపాయలు ఇస్తామని, నమ్మించి రైతులకు , అరచేతిలో వైకుంఠం చూపించే విధంగా రైతులకు మోసం చేయడం సరైన పద్ధతి కాదని సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శి పిడుగు మస్తాన్ , పిరయ్య అన్నారు. రైతుకు డబ్బులు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని వారన్నారు ఈ సందర్భంగా సిపిఐ నాయకులు మాట్లాడుతూ రామాయపల్లి గ్రామంలో రైతుల వారి సమస్యలపై , రైతు ఆరుగాలాలు కష్టపడి రక్తాన్ని చెమటగా మార్చి , పంట పండించి , పశువులు, పందులనుండి కాపాడుకొని చివరికి మొక్కజొన్న సీడ్స్ కంపెనీ వారికి అప్పగించి,డబ్బుల కోసం పడగాపులు కాయాల్సిన పరిస్థితి నెలకొన్నదని, ఫోను చేసిన ఎలాంటి రెస్పాన్స్ లేకపోవడం, ఎప్పుడు అడిగినా గాని వారము, పది రోజులు అని కాలయాపన చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు .అలాగే మొక్కజొన్న సీడ్స్ కంపెనీ కి చెందిన డీలర్స్ పై కేసులు నమోదు చేసి, జైలుకు పంపించి మరో రైతు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉన్నదని వారన్నారు. అదేవిధంగా రామాయపల్లిలోకి చెందిన రైతులుతోపాటు, సిద్దవరం, అగ్రహారం, కృష్ణం పల్లె, కలసపాడు మండలంలో కొన్ని గ్రామాలు, బి. మఠం మండలంలో కొన్ని గ్రామాలు , ఈ విధంగా అనేక గ్రామాలలో ఈ మొక్కజొన్న సీడ్స్ కంపెనీవారు రైతులను మోసం చేస్తున్నారు, వీరితోపాటు వేరే కంపెనీ వాళ్ళు కూడా మాకు నష్టం వచ్చిందని రైతులకు చెప్పిన మాట ప్రకారం కాకుండా రకరకాల రేట్లు తో వారి అకౌంట్లో డబ్బులు జమ చేయడం జరుగుతోంది కనుక రైతులందరికీ సోమవారం లోపు డబ్బులు ఇవ్వకపోతే జిల్లా ఎస్పీని కలిసి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయిస్తామన్నారు. వెంటనే ప్రసన్న లక్ష్మీ సీడ్స్ కంపెనీవారు నారాయణ, వారి అనుచరులు చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయకపోతే తగిన మూల్యం చెల్లించక తప్పదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రామయ్యపల్లె గ్రామానికి చెందిన రైతులు వెంకటస్వామి, బాల చెన్నమ్మ, రమణయ్య, రాములమ్మ, రైతులు పాల్గొన్నారు.

## ఎమర్జెన్సీ భారతదేశంలో ఒక గడ్డు కాలం- ప్రిన్సిపాల్ నాగేంద్ర

ప్రజాభూమి, వేంపల్లె



ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రాన్ని హరించిన ఏ ప్రభుత్వము ఎక్కువకాలం ప్రజాభిప్రాయాన్ని పొందలేదని స్థానిక వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర పేర్కొన్నారు. కళాశాలలోని చరిత్ర శాఖ మరియు తెలుగు శాఖ ఆధ్వర్యంలో సమ్మిదాన హత్య దివాస్ ను పురస్కరించుకొని కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ప్రముఖ చరిత్రకారుడు డాక్టర్ బాలకొండ గంగాధర్ మాట్లాడుతూ 1975 లో నాటి ఇందిరా గాంధీ నిర్బంధించిన ఎమర్జెన్సీ కాలం భారతదేశ చరిత్రలో చాలా గడ్డు కాలమని ఈ సందర్భంలో ప్రజల యొక్క స్వేచ్ఛ స్వాతంత్రాలు పత్రికల స్వాతంత్రాన్ని అపహరించి వేలాది మందిని జైలలో నిర్బంధించారని అభిప్రాయపడ్డారు. 22 నెలల కాలం పాటు కొనసాగిన ఎమర్జెన్సీ కాలంలో జయప్రకాష్ నారాయణ, లాల్ కృష్ణ ,అద్వానీ, అటల్ బిహారి వాజ్ పాయ్ లాంటి ప్రముఖులతోపాటు నాటి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించిన అనేకమంది ప్రజలను సైతం జైలలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి కళాశాల తెలుగు శాఖ అధ్యక్షురాలు డాక్టర్ ఎల్ నాగలక్ష్మి దేవి వందన సమర్పణ చేయగా, కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, ప్లేస్మెంట్ ఆఫీసర్ అరవింద్ కంప్యూటర్ విభాగ శాఖ లెక్చరర్ షేక్ షఫీ ఉద్దీన్, రసాయన శాఖ అధ్యాపకులు డాక్టర్ రామకృష్ణ మ్యాథమెటిక్స్ అధ్యాపకులు డాక్టర్ సుధాకర, లైబ్రరీ విభాగాధిపతి పి. మాధవరావు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లా శ్రీనివాసులను కలిసిన మేజర్ పంచాయతీ సర్పంచ్ సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు తండ్రి మాజీ ఎమ్మెల్యే పల్లా సింహాచలం ఇటీవల మరణిచారు. ఈ సందర్భంగా పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ విశాఖపట్నం వెళ్లి పల్లా శ్రీనివాసులును కలిసి పరామర్శించారు. ఈ సందర్భంగా యనమల సుధాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసులు తండ్రి పల్లా సింహాచలం గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గాజువాక నియోజవర్గ ప్రజలను తన సొంత బిడ్డలుగా చూసుకునేవాడని ఎంతోమందికి ఇంటి స్థలాలు ఇప్పించి వారిని ఒక ఇంటివారిని చేసి అక్కడున్న ప్రజలను ఆదుకున్నాడని తెలియజేశారు. అటువంటి నాయకుడు మరణించడం చాలా బాధాకరమని స్వయంగా విశాఖపట్నం వెళ్లి పార్టీ అధ్యక్షుడు శ్రీనివాసులని కలిసి వచ్చాను అన్నారు.

## ఒంటిమిట్టలో ఎలక్ట్రానిక్ కంపెనీ ఉద్యోగాల కొరకు జాబ్ మేళా

ప్రజాభూమి ఒంటిమిట్ట

వైయస్సార్ ఈఎంసి కొప్పర్తి కడప సమీపంలో గల ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీ ఏఐఎల్ డిక్సన్ టెక్నాలజీ ఇండియా లిమిటెడ్ వారు నిరుద్యోగుల కొరకు జాబ్ మేళా నిర్వహించారు స్థలం కడప చెన్నై జాతీయ రహదారి ఒంటిమిట్ట కళ్యాణ వేదిక దగ్గర గరుడ లాడ్జి ప్రక్కన సాయి కాళేశ్వర్ మెమోరియల్ డిగ్రీ కాలేజీ నందు ఇంటర్వ్యూలు జరుగును ఈనెల 28 శనివారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం మూడు గంటల వరకు జాబ్ మేళా నిర్వహించబడును సీసీ కెమెరా తయారీ విభాగంలో పనిచేయుటకు విద్యార్హత ఎస్ఎస్సి, ఇంటర్ ,డిగ్రీ,ఐటిఐ,డిప్లమా,బిటెక్,విద్యా అర్హత కలిగి ఉన్న మహిళలు, పురుషులు 19 సంవత్సరాల నుండి 32 సంవత్సరాల వరకు వయసు కలిగిన వారు ఇంటర్వ్యూలకు హాజరు కావలసిందిగా తెలియపరచడమైనది జీతం 12,500,18000 భోజనం వసతి, ఉచిత బస్సు సౌకర్యం కలదు అర్హత కలిగిన యువతీ యువకులు కావలసిన పత్రాలు ఆధార కార్డు,మార్కు లిస్టు, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్,పాన్ కార్డ్, రెండు ఫోటోలతో , ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ఈ జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరడమైనది.

## వ్యాక్సిన్ వేయడంతో చెయ్యి వాపు రెండు నెలలైనా తగ్గని వైనం :పట్టించుకోని పిహెచ్ సి అధికారులు



ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణంలోని చెన్నారెడ్డి కాలనీలో నివాసముంటున్న రేణుక తన కుమారుడు స్టాలిన్ కు రెండు నెలల కిందట పదో నెలలో వేసే వ్యాక్సిన్ సచివాలయం ఏఎన్ఎం రెండు నెలల క్రిందట ఇంటి దగ్గరికి వచ్చి ఇంజక్షన్ చేతికి చేసింది. రెండు నెలల పైన వేసిన వ్యాక్సిన్ రియాక్షన్ అయిందో ఏమో కానీ వాపు మాత్రం ఇంకా తగ్గలేదు. పిల్లవానికి జ్వరం వస్తూ చేతి నొప్పితో ఏడుస్తూనే ఉన్నాడని తల్లి వాపోతోంది. వ్యాక్సిన్ చేసిన తర్వాత ఇంటి దగ్గరికి ఏఎన్ఎం లు చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రెండు నెలల పైన అవుతున్న చేతు వాపు తగ్గ లేదంటే వారు ఎంత నిర్లక్ష్యంగా పని చేస్తున్నారో దీన్ని బట్టి చూస్తే అర్థమవుతుంది.ఈ పిల్లవానికి ఇంజక్షన్ రియాక్షన్ అయి ఉంటే చేతి లోపల ఏదైనా సమస్య వస్తే ఎవరు బాధ్యులని తల్లి వాపోతుంది. చూడాల్సిన సిబ్బంది అసలు పట్టించుకోలేదని ఆమె వాపోయింది. ఏదేమైనా ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏఎన్ఎంలు పై అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు.

## ఘనంగా మండల ఉపాధ్యక్షుడు ఆంజన రెడ్డి జన్మదిన వేడుకలు

ప్రజా భూమి,లేపాక్షి



మండల కేంద్రమైన లేపాక్షిలో మండల ఉపాధ్యక్షులు అంజన రెడ్డి 55వ జన్మదిన వేడుకలు బుధవారం రాత్రి ఘనంగా జరిగాయి. లేపాక్షి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ నిసార్ అహ్మద్ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలువురు వైస్ ఎంపీపీ అంజన రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నా ప్లాటు కబ్జా చేశాడు.. నా ప్లాటు నాకు ఇప్పించండి

### నా స్థలంలోకిపోతే నన్ను బెదిరిస్తున్నారు- ప్రాణరక్షణ కల్పించండి-శ్రీపతి చక్రవర్తి

ప్రజాభూమి, పులివెందుల




టీడీపీ నాయకుడు మా ప్లాట్ ను ఆక్రమించి మాపై దౌర్జన్యానికి దిగుతున్నాడని భూఆక్రమణకు పాల్పడుతున్న వ్యక్తి నుంచి తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని, అతడు అతడి అనుచరుల నుంచి ప్రాణహాని ఉందని పులివెందుల పట్టణంలో ని మైత్రి లేఔట్ లో నివాసం ఉంటున్న శ్రీపతి చక్రవర్తి అన్నారు. ఈ సందర్భంగా బుధవారం బలిజ సంఘ కార్యాలయంలో తల్లిదండ్రులతో శ్రీపతి రామమునెమ్మ, శ్రీపతి బాలుడుతో కలిసి చక్రవర్తి విలేకరులతో మాట్లాడుతూ2008లో పులి వెందుల పట్టణం మైత్రి మున్సిపల్ లేఅవు ట్లో 10వ నెంబరు ప్లాట్ను తాము కొనుగోలు చేశామన్నారు. సదరు ప్లాట్ను టీడీపీకి చెందిన నాయకుడు ఫోర్జరీ సంతకాలతో లింకు డాక్యుమెంటు సృష్టించి దొంగ రిజిస్ట్రేషన్ అదే ఆమెతోనే చేయించుకున్నారని ఆరో పించారు. తమ స్థలం పక్కనే ఉన్న కాల్వ భూమి కూడా ఆక్రమిం చుకుని మున్సిపల్ అనుమతులు లేకుండా ఇంటి నిర్మాణం చేపడు తున్నారన్నారు. తమ స్థలంలో తాము ఏర్పాటు చేసుకున్న రేకుల షెడ్డును సోమవారం రాత్రి ఆయన అనుచరులతో వచ్చి ధ్వంసం చేశారని ఆయన వాపోయారు.దీనిపై ప్రశ్నిస్తే అనుచరులతో కాళ్లు చేతులు విరిచేస్తామని బెదిరించారని వాపోయారు. అక్రమ దందా సాగిస్తున్న అతని నుంచి తమకు రక్షణ కల్పించాలని లేదంటేఈ విషయంపై ఎంత దూరమైనా వెళ్తామన్నారు. ఈ భూకబ్జాపై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , మంత్రినారా లోకేష్ లుస్పందించాలన్నారు.

## బీసీ వసతి గృహాల మరమ్మత్తులకు నిధులు కేటాయించాలి

### -సమస్యలకు నిలయంగా బీసీ వసతి గృహం
### -పిడిఎస్ యూ జిల్లా అధ్యక్షులు బాబావలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




ప్రభుత్వ సంక్షేమ హాస్టల్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వీడాలని పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బాబావలి డిమాండ్ చేశారు. బుధవారం పట్టణంలోని బీసీ బాలుర వసతి గృహాన్ని పిడిఎస్ యూ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా బాబావలి మాట్లాడుతూ, హిందూపురం పట్టణంలో ఉన్న ప్రభుత్వ బాలుర వసతి గృహంలో సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. ఈ వసతి గృహంలో వర్షం వస్తే అన్ని గదులు కారుతూ పై కప్పు పెచ్చులు ఊడుతుండడంతో విద్యార్థులు బిక్కుబిక్కుమంటూ కాలం గడపాల్సిన పరిస్థితి నెలపొందని ఆందోళన వ్యక్తం చేశారు. వసతి గృహంలో ఉన్న గదులకు కిటికీలు, తలుపులు లేకపోవడంతో గదులకు తాళాలు వేయలేని పరిస్థితి నెలకుందన్నారు. కిటికీలకు దోమతెరలు లేకపోవడం వల్ల విద్యార్థులకు దోమలు అధిక సంఖ్యలో రావడం వాటి ద్వారా విష జ్వరాలు బారిన పడుతున్నారని వాపోయారు. హాస్టల్ లో మరుగుదొడ్లు ఉన్నా వాడకంలో లేని విధంగా ఉండడంతో వాటికి మరమ్మత్తులు చేయక పోవడంతో ఇబ్బందులకు గురవుతున్నట్లు పేర్కొన్నారు. అదే విధంగా విద్యార్థుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న అధికారుల పైన చర్యలు తీసుకోవాలని, ఈ హాస్టల్ లో నెలకొన్న అన్ని సమస్యలను పరిష్కారం చేయాలని విద్యార్థి సంఘం తరపున డిమాండ్ చేశారు. లేనిపక్షంలో హాస్టల్ విద్యార్థులను కలుపుకొని పెద్ద ఎత్తున జిల్లా రాష్ట్ర వ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా సహాయ కార్యదర్శులు భగత్, రాజు, పట్టణ నాయకులు అనుదీప్ నాసిర్, ఫణి, నరేంద్ర, నరసింహ, అరుణ్, అభిలాష్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం కు సంబంధించి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయాన్ని బుధవారం పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన కార్యక్రమంలో హిందూపురం రూరల్ మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు హెచ్ఎన్ రాము ఆధ్వర్యంలో బాధితులకు ఆర్థిక సహాయం చెక్కులను పంపిణీ చేశారు. హిందూపురం ప్రాంతంలో వివిధ రోగాలతో బాధపడుతున్న బాధితులు, వర్గాలు ముఖ్యమంత్రి సహాయనిధి కోసం దరఖాస్తు చేసుకున్నారు. ఆయా కుటుంబాల ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 21 మంది బాధితులకు రూ.15 లక్షలు మంజూరు చేయించారు. ఈ మేరకు సంబంధిత నిధుల చెక్కులను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## సామర్థ్యం లేని విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలి

### -అధికారులకు విన్నవించిన ఎస్ఎఫ్ఐ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



సామర్థ్యం లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల వాహనాలపై చర్యలు తీసుకోవాలని బుధవారం ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రాంతీయ రోడ్డు రవాణా అధికారులకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ నాయకులు మాట్లాడుతూ, అనేక విద్యాసంస్థల వాహనాలకు అద్దాలు గ్రిల్స్ ఏర్పాటు చేయకుండా నిర్వహిస్తుండటంతో విద్యార్థులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. అదే విధంగా 60 సంవత్సరాల పైబడిన వ్యక్తులకు బస్సు డ్రైవర్లు నియమించుకోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. వయసు పై పడటంతో ఆయా వ్యక్తులు సక్రమంగా వాహనాలను అదుపు చేయలేని పరిస్థితి నెలకుందని పేర్కొన్నారు. అలాగే విద్యాసంస్థల వాహనాల్లో సాధారణంగా 25 నుంచి 40 వరకు సిట్టింగ్ కెపాసిటీ ఉంటుందని, అయితే పలు యజమాన్యాలు 40 నుంచి 65 మంది దాకా విద్యార్థులను ఎక్కించుకుని విద్యార్థుల ప్రాణాలతో చెలగాట మాడుతు న్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పాఠశాలల బస్సులపై తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ పట్టణ కన్వీనర్ ఆఫ్రిద్, ఉమేష్, ఇస్మాయిల్, రజీక్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పంపిణి

### - పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు

ప్రజాభూమి, రాజంపేట




ఉమ్మడి కడప జిల్లా, రాజంపేట నియోజకవర్గం, రాజంపేట పట్టణంలోని మన్నూరు జెడ్పీ హై స్కూల్లో బుధవారం ప్రధాన ఉపాధ్యాయురాలు పి.పరిమళ మరియు ఉపాధ్యాయుల ఆద్వర్యంలో సర్వేపల్లి విద్యామిత్ర కిట్లు పంపిణి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారి ఆహ్వానం మేరకు ముఖ్య అతిధులుగా రాజంపేట పార్లమెంటు జనసేన పార్టీ ఇంచార్జ్ యల్లటూరు శ్రీనివాస రాజు పాల్గొని విద్యార్థులకు కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లటూరు శ్రీనివాస రాజు మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఫలితాలు సాధిస్తున్నాయని ఈ మధ్య ఇదే పాఠశాలలో పదవతరగతి ఫలితాలే ఇందుకు నిదర్శనమని ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులకు నా అభినందనలు తెలుపుతున్నానని, ఇప్పుడు వున్న మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం పాఠశాలలకు కావలసిన అన్ని వసతులను సమకూరుస్తుందని, సర్వేపల్లి విద్యామిత్ర కార్యక్రమానికి సర్వేపల్లి రాధాకృష్ణ గారి పేరును పెట్టడం తద్వారా రాజకీయాలకు అతీతంగా దేశ నాయకులను గౌరవించుకోవడమే కాకుండా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కోసం ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మరియు విద్యా శాఖ మంత్రి లోకేష్ లు చూపిస్తున్న చొరవతో ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీష్ మీడియం లో బోధించడం ద్వారా పిల్లల్లో మెరుగైన ఆలోచనలు కలుగజేసే విధంగా ఈ కార్యక్రమం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ అనుమలగుండం నాగరాజు, మాజీ సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, పట్టణ నాయకులు మావిళ్ళ రవి, మండల నాయకులు కోలాటం హరికృష్ణ , మన్నూరు నీటి సంఘం అధ్యక్షులు నారదాసు రామచంద్ర, ఊటుకూరు పంచాయతీ నాయకులు పడకాల సుధాకర్ రాయల్, మామిళ్ల మల్లి , నారామణి, తోట బుజ్జి , వజ్రా నరసింహులు, నారదాసు మధు, శంకర్, పూల మురళి, ప్రసాద్, లక్ష్మీపతి రాజు, శ్రీనివాసులు, శివశంకర్ రాజు, కులాయప్ప, ప్రశాంత్, మౌల పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించాలి

### -సమీక్షా సమావేశంలో మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులపై అధికారులు నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు పరిష్కరించాలని మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి వీరయ్య, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున అధికారులకు సూచించారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ ఛాంబర్ లో మున్సిపల్ అధికారులు, సచివాలయ ఉద్యోగులతో ప్రజా సమస్యల పరిష్కారంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రధానంగా గత నెలలో జరిగిన వార్డు పర్యటనలో ప్రజల సమస్యల గురించి వచ్చిన ఫిర్యాదులు, పరిష్కారం వంటి వాటిపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత నెలలో మున్సిపల్ పరిధిలోని 10, 22, 23, 26, 30, 31, 32 వార్డులలో వార్డు పర్యటన చేయడం జరిగిందని, అందులో భాగంగా ఆయా వార్డులలో ఉన్న సమస్యలు రహదారులు, మురికి కాలువలు, నీటి సమస్యలు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు వంటి సమస్యలు ఎంతవరకు పరిష్కరించారని అధికారులను అడిగి తెలుసుకున్నారు.మిగిలిన పనులను త్వరతగతిన పూర్తి చేయా లని అధికారులు, సచివాల యాల ఉద్యోగులను ఆదేశించారు. ప్రజల నుండి వచ్చే వినతి పత్రాలపై నిర్లక్ష్యం వహించ కుండా ఎప్పటికప్పుడు పరిష్కరించి రికార్డులు నమోదు చేయాలని సూచించారు. కౌన్సిలర్లు రాఘవేంద్ర, సతీష్ కుమార్, గిరీష్, ఆయూబ్, ఇర్షాద్ అహమ్మద్, టీడీపీ పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, టీడీపీ నాయకులు కిరోసిన్ బాబు, సుమో సీనా, బుల్లెట్ జియా, డైమండ్ బాబా, వెంకటేష్, రాజు,అన్వర్, అంజి, నూరుల్లా, ప్రవీణ్, జహూర్, వలి, ఎమ్.ఈ. దస్తగిరి, ఎమ్. హెచ్.ఓ. శోభన్ రెడ్డి, డిఈఈ వాణి, ఏ.ఈ.లు జనార్ధన్, శంకర్, ధీరజ్, శానిటరీ ఇన్స్ పెక్టర్ లు శంకర్, నిజాముద్దీన్, ఎల్.ఎస్. తిప్పన్న, ఎలక్ట్రికల్ ఏ.ఈ. లక్ష్మీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

## 27న మెగా రక్తదాన శిబిరంశిబిర నిర్వాహకులు బీరే శ్రీరాములు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని ఎన్టీఆర్, వైయస్సార్ కూడలి నందు ఈనెల 27వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు మెగా రక్తదాన శిబిరమును నిర్వహిస్తున్నట్లు శిబిర నిర్వాహకులు బీరే శ్రీరాములు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ,ఈ శిబిరం చౌడేశ్వరి సేవా సమితి ఆధ్వర్యంలో వీర జవాన్ మురళి నాయక్ జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ రక్తదాన శిబిరంలో రక్తదాతల ద్వారా వచ్చిన రక్తాన్ని గర్భిణీ స్త్రీలకు రోడ్డు ప్రమాద బాధితులకు క్యాన్సర్ వ్యాధిగ్రస్తులకు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రక్తదానం చేయండి- ప్రాణదాతలు కావాలని తెలిపారు. ముఖ్యంగా యువతి యువకులు ఇటువంటి రక్తదాన శిబిరాలలో పాల్గొని అధిక సంఖ్యలో రక్తదానం చేయాలని వారు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం

### ముఖ్యఅతిథిగా. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు వైఎస్ షర్మిల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏపీసీసీ చీఫ్ షర్మిలారెడ్డి డిసిసి అధ్యక్షులు షేక్ సైదా ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశానికి ఘనంగా ఏర్పాట్ల జిల్లానలుమూలల నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులులియువతలో ఉత్సాహంనింపిన షర్మిలమ్మ పర్యటన జిల్లాలో వెలుగొండ ప్రాజెక్టు. సత్వర నిర్మాణపూర్తి, మార్కాపురం జిల్లా ఏర్పాటు, గత ప్రభుత్వ హయాంలో మూతబడిన జిల్లా డైరీ తిరిగి పున ప్రారంభం, అబ్దుల్ కలాం ట్రిబుల్ ఐటీ కళాశాల సొంత భవనాల నిర్మాణం రైతులకు గిట్టుబాటు ధర, తదితర సమస్యలపై జిల్లా కార్యవర్గంలో తీర్మానాలులిసమస్యల పరిష్కారం కోసం జిల్లాలో ఉద్యమాలకు శ్రీకారం చుట్టునున్న కాంగ్రెస్ పార్టీడబుల్ ఇంజన్ సర్కార్ పై పోరు సల్పెందుకు సిద్ధమైన కాంగ్రెస్

## వితంతు మహిళకు ఆర్థిక సాయం చేసిన హెూంగార్డు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఏ దిక్కు లేక పింఛన్ రాకఆకలితో అలమటి స్తున్నటు వంటి నాగమ్మ కుటుంబం ఆర్థిక పరిస్థితివాస్తవమేనని నిర్ధారించుకొని వివరాల్లోకి వెళితే మార్కాపురం రైల్వే స్టేషన్ వెనుక గల బీసీ కాలనీలోని రేకుల షెడ్డులో నివాసముంటున్న టువంటి బండారు నాగమ్మ వారి కూతురు సువార్త మానసిక వికలాంగురాలు సువార్తను చూసుకుంటూ ఇంటి వద్దనే ఉంటూ ఏ పని చేసుకోలేక పింఛన్ రాక ఆర్థిక ఇబ్బందులకు గురవుతూ సహాయం చేసేవారు లేరని ప్రజాశక్తి విలేఖరి అయిన శ్రీని వాసరెడ్డి సహాయం చేయమని తెలియజేయగా వెంటనే స్పందించి నెల్లూరు నిఖిల్ వినాయక్ బాబు జ్ఞాపకార్థం సందర్భంగా వారి తల్లిదండ్రులు రవికుమార్ శారద అక్కయ్య గోపిక ఆర్థిక సహకారంతో నాగమ్మ కుటుంబానికి బియ్యము నిత్యవసర సరుకులు అందజేయడం జరిగినది ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమానికి ఆర్థిక సహాయ సహకారాలు అందజేసిన రవికుమార్ శారద గోపిక గార్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఇటువంటి నిరుపేదలు పేదవారు అనాథలు వృద్ధులు సమాజంలో ఎంతో మంది ఉన్నారు ఇటువంటి వారు ఎక్కడ ఉన్న తెలియజేసినచో తనవంతుగా దాతల సహకారంతో సహాయం అందజేస్తామని ఎవరైనా సహాయం కోరదలచినచో 9603580633 నెంబర్ ని సంప్రదించ వలసిందిగా కోరడమైనది ఈ మహెూన్నతమైన సేవా కార్యక్రమంలో కాయ కాకుల మల్లికార్జున మరియు హెూంగార్డు చెన్నుపల్లి కాశయ్య పాల్గొన్నారు

## నాగుల పుట్ట ఆంజనేయస్వామి దేవస్థానం నందు అన్న ప్రసాదం పంపిణీ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం కంభం రోడ్ లో గల నాగుల పుట్ట వీరాంజనేయ స్వామి దేవస్థానం నందు ప్రతి మంగళవారము బీదలకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని దేవస్థాన అధ్యక్షులు మరియు కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు అలాగే స్వామివారి మహిమలు స్వామివారిని పూజించే భక్తులకు తమ కోరి లు తీరుతాయని ఎంతోమంది భక్తులు సంతానం లేక ఇబ్బంది పడుతూ ఉన్నవారికి సంతానం కలిగిందని. భూత పిత పిచాచారు దరి కూడా చేరవని భక్తుల విశ్వాసం కోరుకున్న వారికి కొంగు బంగారమై తీరుతుందని అని అన్నారు

## నాయుడు పల్లి పెద్దవాచవరంలో పొలం పిలుస్తుంది

### కౌలు రైతుకు కౌలు పత్రం తప్పనిసరి ఏ వో బుజ్జి బాయ్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పొలం పిలుస్తుంది కార్యక్ర మంలో భాగంగా కౌలు రైతులు రెవెన్యూ అధికారుల ద్వారా కౌలు పత్రం తీసుకోవలెను అదేవిధంగా కౌలు పత్రం తీసుకోవడం వలన కౌలు రైతులు ఈ పంట నమోదు, అతివృష్టి అనా వృష్టి సమయంలో పంట నష్ట పరిహారం, సబ్సిడీ ద్వారా విత్తనాలను పొందటానికి, పండించిన పంటను మద్దతు ధరకి అమ్ముకోవడానికి కౌలు పత్రం ఉపయోగ పడుతుందని మార్కాపురం ఏ. ఓ బుజ్జి బాయ్ తెలియ చేశారు. బుధవారం మండలంలోని నాయుడు పల్లి, పెద్ద యాచవరం గ్రామాల యందు పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి బుజ్జి బాయ్ నిర్వహించడం జరిగింది. ఆ కార్యక్రమంలో ఏ ఓ బుజ్జి బాయ్మాట్లాడుతూ రైతులు సంబంధిత పత్రాలతో మీ సేవా కేంద్రం నందు సి స్ సి కేంద్రా లలో పంటభీమానమోదుచేసుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయుడు పల్లి వివిఎ పవనేశ్వరి, పెద్ద యాచవరం విహెచ్ఎ జయంతి రైతులు పాల్గొన్నారు.

## కూలిపోయెందుకు సిద్ధంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్.

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని చిన్న మస్జిద్ సమీపంలో బ్రిడ్జి దగ్గర ఉన్న ట్రాన్స్ఫార్మర్ పూర్తిగా కుంగిపోయే దశలో ప్రమాదం పొంచివుంది. గతంలో 20 సంవత్సరాల క్రితం స్థానికులు తమ సొంత నిధులతో ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను నిర్మాణం చేసి ఉన్నారు. అలుగులో నీరు పారుదల ఉండటంతో తేమకు దిమ్మ ఒరిగి కూలెందుకు సిద్ధంగా ఉంది. ఈ విషయాన్ని విద్యుత్ అధికారులకు చాలా సార్లు విన్నవించిన పెడచెవిన పెడుతున్న పరిస్థితి. ప్రమాదం జరగక మునుపే ట్రాన్స్ఫార్మర్ దిమ్మెను తొలగించి ..నూతన నిర్మాణం చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

## ఆర్టీవో శ్రీ చందన కు పలకలను బహుకరించిన బిజెపి అసెంబ్లీ ఇన్చార్జ్ పి వి .

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలో ఆర్టీవో కార్యాలయం నందు డివిజన్ స్థాయి అధికారి నీ ఆర్టీవ చందన ని మర్యాద పూర్వకంగా కలిసి మార్కాపురం ప్రసిద్ధి కాంచిన పలకలను బహుకరించి దుశ్యాలవలతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కాపురం ప్రాంతంలో కార్మికులు వలస కూలీలు ఎక్కువమంది ప్రయాణాలు చేస్తుంటారని ప్రమాదాలు జరగకుండా చూడాలని మద్యం సేవించి వాహనాలను డ్రైవ్ చేస్తున్న వాళ్ల పై కఠినంగా చర్యలు తీసుకోవాలని మార్కాపురం డివిజన్లో పరిధిలో రోజు ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలోబిజెపి పట్టణ అధ్యక్షులు పి. ఆంజనేయులు, జి. సతీష్, శివ ప్రసాద్, ముస్లిం మైనార్టీ నాయకులు రఫీ, అంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మేముసైతం.. చెవిరెడ్డి కోసం..! అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలు..

- నల్ల జెండాలతో నిరసన తెలిపిన పార్టీ శ్రేణులు..
- అంబేద్కర్ విగ్రహానికి మొరపెట్టుకున్న నేతలు..

ప్రజా భూమి, చంద్రగిరి:




మేముసైతం చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తున్నాం.. అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తూ రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.. అందులో భాగమే చెవిరెడ్డిని లిక్కర్ స్కాం కేసులో ఇరికించడం.. ఆయననే కాదు.. ఆయన బిడ్డను కూడా అందులో కలపడం దుర్మార్గం.. ఇంతకన్నా నీచమైన పని మరొకటి ఉండదు.. అక్రమ అరెస్టులతో రాజ్యాంగ ఉల్లంఘనలకు పాల్పడుతున్న కూటమి ప్రభుత్వం కూలిపోక తప్పదు.. చెవిరెడ్డిని, ఆయన బిడ్డను తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపాలని పన్నుతున్న కుట్రలు చాలా కాలం నిలబడవు.. చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబానికి మేమంతా అండగా ఉంటాం.. రెట్టింపు ఉత్సాహంతో పార్టీని ముందుకు నడిపిస్తాం.. వచ్చే ఎన్నికల్లో చెవిరెడ్డి మోహిత్రెడ్డిని ఎమ్మెల్యేగా చేసుకుని మీ కథ తేలుస్తామని హెచ్చరిస్తున్నాం..” అంటూ వైఎస్ఆర్సీపీ నేతలు, కార్యకర్తలు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పెద్ద ఎత్తున నిరసన ర్యాలీలో పాల్గొన్నారు.

పాకాల పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు వద్దనున్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు మీరు రాసిన రాజ్యాంగం మరుగునపెట్టి వారు తెచ్చుకున్న రెడ్బుక్ రాజ్యాంగాన్ని అమలు చేస్తూ అమాయకులను జైలు పాలు చేస్తున్నారు.. కూటమి పెద్దల కళ్లు తెరపించడానికి మీరు మళ్లీ పుట్టాలి అంటూ అంబేద్కర్ విగ్రహం ముందు మొరపెట్టుకున్నారు. అంతకు ముందు పార్టీ జెండాలతో పాటు నల్ల జెండాలను చేత బట్టుకున్న పార్టీ శ్రేణులు కూటమి ప్రభుత్వానికి వ్యతిరేఖంగా నినాదాలు చేస్తూ, చెవిరెడ్డి అక్రమ అరెస్టును నిరసిస్తూ కొంత దూరం ర్యాలీ చేశారు. అనంతరం పలువురు పార్టీ నేతలు మీడియాతో మాట్లాడుతూ చంద్రగిరి ప్రజలు అందరికీ చెవిరెడ్డి ఏమిటి..? ఆయన కుటుంబ పరిస్థితులు ఏమిటి..? ఆయన ప్రజలకు చేసిన సేవలు ఎంత..? అన్న విషయాలు తెలుసనన్నారు. కూటమి ప్రభుత్వం కక్ష కట్టి చెవిరెడ్డితో పాటు ఆయన కుటుంబంపై అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపుతోందని, ఇప్పుడు తప్పుడు కేసులు పెడుతున్న అధికారులు, పెట్టిస్తున్న నాయకులు భవిష్యత్తులో అంతకు అంత అనుభవించడానికి సిద్ధంగా ఉండాలని హెచ్చరించారు. ప్రజలకు ఇస్తామన్న సంక్షేమ పథకాలను పక్కదారి పట్టించి ప్రతిపక్షం లేకుండా చేయడానికి అన్ని రకాల కుట్రలు చేస్తున్న ఈ కూటమి ప్రభుత్వంపై ప్రజలు తిరుగుబాటు చేసే రోజులు దగ్గరలోనే వున్నాయన్నారు. చెవిరెడ్డి వంటి ప్రజల మనిషిని జైలు పాలు చేసిన వీరికి పాలించే అర్హత లేదన్నారు. పోలీసులు కూడా కూటమి పెద్దలు చెప్పినట్టల్లా ఆడుతున్నారని, చట్టాన్ని న్యాయాన్ని పరిరక్షించడం ఎప్పుడో మరచిపోయారన్నారు. గత ఏడాది కాలంగా ఏపీలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ఎక్కడా అమలు కావడం లేదన్నారు. నారా లోకేష్ రాసిన రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తుండటం వల్ల ప్రజాస్వామ్యం కనబడకుండా పోయిందన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం, చెవిరెడ్డిని అక్రమ కేసుల్లో నుంచి త్వరగా బయటకు తీసుకురావడం కోసం నిరతరం పోరాడుతామన్నారు. కూటమి ప్రభుత్వం చెవిరెడ్డికి, ఆయన కుటుంబానికి చేసిన ద్రోహాన్ని చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రతి ఇంటికీ తెలియపరుస్తామన్నారు. చెవిరెడ్డి కుటుంబంకు తాము తోడుగా నిలబడతామని, తప్పులు చేస్తున్న పోలీసులు సైతం ఒక్కసారి ఆలోచించుకోవాలన్నారు. చెవిరెడ్డికి, ఆయన కుమారుడు మోహిత్రెడ్డికి సంబంధం లేని కేసుల్లో అరెస్టులు చేస్తూ ఇబ్బందులకు గురిచేయడం అన్యాయమన్నారు. ఈ నిరసన ర్యాలీలో చంద్రగిరి, పాకాల, చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం, రామచంద్రాపురం, తిరుపతి రూరల్ మండలాల నుంచి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 30 నుండి జూలై 2వ తేదీ వరకు శ్రీ కళ్యాణ వెంకన్న సాక్షాత్కార వైభవోత్సవములు..!

ప్రజాభూమి, చంద్రగిరి:



శ్రీనివాసమంగాపురంలో వెలసిన శ్రీకళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో జూన్ 30 నుండి జూలై 02వ తేదీ వరకు శ్రీవారి సాక్షాత్కార వైభవోత్సవములు జరుగనున్నాయి. ఈ సందర్భంగా జూన్ 26న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం జరుగనుంది. జూలై 03న పార్వేట ఉత్సవం నిర్వహిస్తారు.జూన్ 26న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనంఈ సందర్భంగా తెల్లవారుజామున సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి తోమాలసేవ, కొలువు, పంచాంగశ్రవణం నిర్వహించనున్నారు. ఉదయం 7 గంటల నుండి 11.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహిస్తారు. ఇందులో ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజాసామగ్రి తదితర అన్ని వస్తువులను నీటితో శుద్ధి చేస్తారు. అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్రజలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేసి మధ్యాహ్నం 12.30 గంటల నుండి భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.సాక్షాత్కార వైభవోత్సవాల్లో భాగంగా జూన్ 30వ తేదీన ఉదయం 11 – 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం నిర్వహిస్తారు. సాయంత్రం 5 – 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7గం.ల పెద్దశేష వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి మాడ వీధుల్లో విహరిస్తారు. జూలై 01వ తేదీన ఉదయం 11 – 12 గం.ల వరకు స్నపన తిరుమంజనం, సాయంత్రం 5 – 6 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహిస్తారు. రాత్రి 7గం.ల హనుమంత వాహనంపై శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి వారినిఊరేగిస్తారు.

జూలై 02వ తేదీన స్నపన తిరుమంజనం, ఊంజల్ సేవ అనంతరం, సాయంత్రం 6.30 – 07.00 గం.ల మధ్య లక్ష్మీ హారాన్ని ఆలయ ప్రదక్షిణగా అలంకార మండపంలోకితీసుకువచ్చిరాత్రి 7 గం.ల గరుడ వాహనము పై ఆలయ నాలుగు మాడ వీధుల్లో విహరించి భక్తులను కటాక్షించనున్నారు.జూలై 3న పార్వేట ఉత్సవం, ఉదయం తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం,సహస్రనామార్చన, శాత్తుమొర, అనంతరం ఉత్సవ మూర్తులు పార్వేట మండపానికి వేంచేపు చేస్తారు. అనంతరంఉదయం 11 గంటల నుండి 2 గం.ల మధ్య పార్వేట ఉత్సవం జరుగనుంది. ఈ సందర్భంగా ఆస్థానం, వైదిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.సాక్షాత్కార వైభవోత్సవం, పార్వేట ఉత్సవం సందర్భంగా జూన్ 26న, జూన్ 30 నుండి జూలై 03వ తేది వరకు నిత్య కళ్యాణోత్సవం రద్దు చేశారు. జూన్ 26 నుండి జూలై 03 వరకు తిరుప్పావడ సేవ, జూలై 02న అష్టోత్తర శతకలశాభిషేకం సేవలు రద్దు చేశారు. జూలై 01వ తేదీన స్వర్ణపుష్పార్చన రద్దు చేశారు.

## తిరుమల నగర్ లో అంగరంగ వైభవంగా గంగమ్మ జాతర.!

**-గంగమ్మ జాతర సందర్భంగా అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..**

ప్రజాభూమి, చంద్రగిరి:(తిరుపతి)



చంద్రగిరి నియోజకవర్గం, తిరుపతి రూరల్ మండలం, పరిధిలోని తిరుమల నగర్ పంచాయతీలో,ప్రజలు గంగమ్మ జాతరను బుధవారం అంగరంగా వైభవంగా నిర్వహించారు. తిరుమల నగర్ పంచాయతీలోని జాతరకు తిరుమల నగర్ పంచాయతీ ప్రజలు ఆహ్వానం మేరకు ఎమ్మెల్యే పులివర్తి నాని పట్టు వస్త్రాలతో ఊరేగింపుగా గంగమ్మ ఆలయానికి చేరుకున్నారు. ముందుగా తిరుమల నగర్ పంచాయతీకి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘనంగా స్వాగతం పలికిన కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు. అనంతరం ఎమ్మెల్యే పులివర్తి నాని గంగమ్మ అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించి, ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొని,ఉమ్మడి మంగళం పంచాయతీలోని ప్రజలు సుఖసంతోషాలతో ఆయురా రోగ్యాలతో ఆనందంగా ఉండాలనిఅమ్మవారిని వేడుకు న్నారు. అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.గంగమ్మ జాతరకు తరలివచ్చిన ప్రజలను ఆప్యాయంగాపలకరించారు. జాతరకు వచ్చిన ఎమ్మెల్యేను మండలి సీనియర్ నాయకులు, కూటమి ప్రభుత్వనాయకులు, కార్యకర్తలు, శాలువతో సత్కరించి సన్మానించారు.

## నేటి నుంచే శ్రీ శక్తి పీఠంలో శ్రీ వారాహీ నవరాత్రి ఉత్సవాలు

ప్రజా భూమి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం రాయలచెరువు సమీపాన వెలసి ఉన్న శ్రీ శక్తి పీఠంలోఆషాఢ శుక్లపక్ష పాడ్యమి నుండి నవమి వరకు అతి ప్రశస్తమైన ఆషాఢ గుప్త నవరాత్రులను వారాహీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ నిర్వాహకులు మీడియా సమావేశం నిర్వహించి తెలియపరిచారు. సమావేశంలో నవరాత్రి ఉత్సవాల కరపత్రాలను భక్తులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం నుంచి 9 రోజులు అఖండ శక్తితో భాసిల్లే వారాహీ దేవిని పూజించటం వలన భూములు, స్థలములు, పొలములు, యిళ్ళు, స్థిరచరాస్తులకు సంబంధించిన విఘ్నములు, వివాదములు, యిబ్బందులు తొలగి అనుకూలత, అభీష్ట సిద్ధి త్వరగా లభిస్తుంది. పరమ పూజ్యులు, నడిచే దైవం, పరమహంస పరివ్రాజకాచార్యులు, కుర్తాళం శంకరాచా ర్యులు, శ్రీ శక్తిపీఠ వ్యవస్థాపకులు, జగద్గురువులు శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్యాశీస్సులతో, శ్రీవారి ప్రత్యక్ష సన్నిధిలో శ్రీ శక్తిపీఠాధీశ్వరి, మంత్ర మహేశ్వరి మాతృశ్రీ రమ్యానందభారతీ స్వామిని వారి ఆధ్వర్యంలో 26 జూన్ 2025 నుండి 04 జూలై 2025 వరకు శ్రీ శక్తిపీఠ మహాక్షేత్రంలో వెలసిన అత్యంత మహిమాన్వితమైన శ్రీ శ్వేత వారాహీ దేవికి అభిషేకములు, విశిష్ట పూజలు, వారాహీ ప్రత్యేక మంత్ర హెూమములు జరుగుతాయి. 4 జూలై సాయంకాలం 5:00 గంలకు శ్రీ వారాహీ వజ్రేశ్వర కళ్యాణం జరుగును. 05 జూలై 2025 నాడు మధ్యాహ్నం 12:00 గంలకు మహాపూర్ణాహుతి జరుగును. కావున భక్తులందరూ పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహం పొందాలన్నారు. ఈ నవరాత్రుల్లో భాగంగా శ్రీ వారాహి నవరాత్రుల దీక్ష చేయదలచిన భక్తులు శ్రీ శక్తి పీఠంలో దీక్ష ధరించవచ్చని తెలియజేశారు. ప్రతిరోజు ఉదయం నుంచి అమ్మవారికి విశేషాలు అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. పీఠానికి విచ్చేసిన భక్తులకు నిరంతరం అన్నదాన వితరణ చేస్తారు. ఈ కార్యక్రమంలో పీఠం మేనేజింగ్ సెక్రటరీ శ్రీకాంత్ ,మేనేజర్ ప్రసాద్ ,శక్తి సేన విభాగం సుధారాణి, భక్తులు పాల్గొన్నారు

## చేనేత కార్మికునికి ఆర్థికంగా చేయూత

### శంకర్ బ్రదర్స్, చింతా కుమార్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం పట్టణంలోని మూడవ వార్డ్ శాంతినగర్ లో గల విమర్శ ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం జరిగింది. దీంతో ఆ కుటుంబానికి ఎంతో కొంత ఆర్థిక సహాయం చేయాలన్న తపనతో శంకర్ బ్రదర్స్ వారు 20 వేల రూపాయలు, చింత కుమార్ వారు 5000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందించారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం దాతలు మాట్లాడుతూ,ఈ కుటుంబాన్ని ప్రభుత్వము, దాతలు అన్ని విధాలుగా ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677